



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 264 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 29 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :264 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 29 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## జల వివాదాలు.. రాష్ట్రాలకు మోదీ కీలక సూచన

పెన్ పవర్ డెస్క్: అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా

- మిగతా 2లో



## న్యాయవ్యవస్థలోనూ అవినీతి ఉంది .. మద్రాస్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:తమిళ చిత్రం కరుప్పు నిషేధించాలంటూ వేసిన పిటిషన్ పై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. న్యాయ వ్యవస్థను చెడుగా చిత్రీకరిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌ను కోర్టు పూర్తిగా కొట్టివేసింది.

- మిగతా 2లో




వివరాలు 2లో..



## యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి

- రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న మంత్రి లోకేష్
- అవకాశాలకు అనుగుణంగా యువతను నైపుణ్య వనరులుగా తీర్చిదిద్దుతాం
- సోషల్ మీడియాలోని ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచన
- విజయానికి దగ్గరి దారులు లేవని, కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు
- యువత రాజకీయాల్లోకి రావాలని, టీడీపీ అవకాశాలు కల్పిస్తుందని పిలుపు

పెన్ పవర్ డెస్క్:యువత అంకితభావం, సమష్టి కృషి, త్యాగనిరతి వంటి గుణాలను అలవర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ

- మిగతా 2లో

## ఎకరం రూ.237 కోట్లు.. రాయదుర్గంలో రికార్డు ధర

- టీజీఐఐసీ వేలంలో రికార్డు ధర పలికిన ధర
- పాన్ మక్తాలోని సర్వే నెంబర్‌లోని 6 ఎకరాల 29 గుంటలకు వేలం
- వేలంలో భూమిని దక్కించుకున్న గౌర వెంచర్స్




పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్ నగరంలో భూమి మరోసారి రికార్డు ధర పలికింది. టీజీఐఐసీ వేలంలో ఎకరా భూమి రూ.237 కోట్లు పలికి సరికొత్త రికార్డును సృష్టించింది. రాయదుర్గంలోని పాన్ మక్తాలోని సర్వే నెంబర్ 83/1లో 6 ఎకరాల 29 గుంటలకు వేలం వేశారు.

- మిగతా 2లో

## జగన్ పీఏ కేఎన్ఆర్ నివాసంలో సిట్ తనిఖీలు



- మద్యం కుంభకోణంలో జగన్ మాజీ పీఏ కేఎన్ఆర్ ఇంట్లో సిట్ సోదాలు
- విజయవాడలోని నివాసంలో తనిఖీలు, సిట్ ఆఫీసులో కొనసాగుతున్న విచారణ
- కేఎన్ఆర్ భార్య పేరిట భారీగా ఆస్తులు, బ్యాంకు డిపాజిట్లు ఉన్నట్టు గుర్తింపు
- మొన్న 9.5 గంటల పాటు ప్రశ్నించిన అధికారులు.. నేడూ కొనసాగింపు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తు ముమ్మరమైంది. ఇందులో భాగంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్ వ్యక్తిగత సహాయకుడు

- మిగతా 2లో


## అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా జగన్ వినలేదు

- జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్న అచ్చెన్న
- చేసిన అభివృద్ధిని చెప్పుకోకపోవడం వల్లే 2019లో టీడీపీకి నష్టం జరిగిందని వ్యాఖ్య
- వైసీపీ మరోసారి అధికారంలోకి రాకుండా పాతిపెడదామన్న అచ్చెన్న



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. మహానాడులో ఆయన మాట్లాడుతూ... జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం, ఉద్యోగాలు వస్తాయని చెప్పారు.

- మిగతా 2లో



## మహానాడు సంచలన రికార్డు సృష్టించింది

- మహానాడుకు 11 లక్షల మంది హాజరయ్యారన్న నారా లోకేశ్
- వీరంతా ఈ-అటెండెన్స్ లో నమోదు చేయించుకున్నారని వెల్లడి
- అన్ని నియోజకవర్గాల్లో మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్న లోకేశ్
- రాజారెడ్డి అరాచకాలను ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:తొలిసారి హైబ్రిడ్ మోడల్ లో నిర్వహిస్తున్న మహానాడు సంచలన రికార్డు సృష్టించిందని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు కార్యక్రమాలకు 11 లక్షల మంది క్యాడర్ హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ-అటెండెన్స్ లో వీరంతా నమోదు

- మిగతా 2లో

## కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది

- త్వరలో కాజీపేటలో ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని వెల్లడి
- రానున్న ఐదేళ్లలో 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందన్న మంత్రి
- ఇక్కడ తయారయ్యే రైళ్లను స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగిస్తామన్న మంత్రి

- మిగతా 2లో



## సీఎం పదవికి రాజీనామా చేశాను...

- కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా
- అధిష్ఠానం ఆదేశాల మేరకే ఈ నిర్ణయమన్న సిద్ధూ
- గవర్నర్ కార్యాలయంలో రాజీనామా పత్రం సమర్పణ
- సీఎంగా అవకాశం ఇచ్చిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు
- పొరపాటున రాజకీయాల్లోకి వచ్చానంటూ భావోద్వేగం

### సిద్ధరామయ్య భావోద్వేగ ప్రకటన

పెన్ పవర్ డెస్క్:కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో కలిసి బెంగళూరులోని

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

### కింగ్ మేకర్ టు కింగ్ : మూడేళ్ల వెయిటింగ్..
## ఐదు దశాబ్దాల కల.. సీఎంగా డీకే

కర్ణాటక రాజకీయాల్లో అత్యంత కీలకమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తదుపరి ముఖ్యమంత్రిగా డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ పేరును సిద్ధూ స్వయంగా ప్రకటించారు. 2023 ఎన్నికల్లో పార్టీని ఒంటిచేత్తో గెలిపించిన డీకే శివకుమార్ సీఎం కావాలని కలలు కన్నారు. కానీ, అప్పుడు కాంగ్రెస్ అధిష్టానం సీనియార్టీకి ప్రాధాన్యమిచ్చింది. అయితే పార్టీని గెలిపించిన డీకేకు న్యాయం చేస్తామని అప్పట్లోనే హామీ ఇచ్చింది. సిద్ధూ, డీకే మధ్య అధికారాన్ని పంచుతూ నిర్ణయం తీసుకుందని అంటున్నారు. నాటి ఒప్పందం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన బాధ్యతల నుంచి తప్పుకున్నారని చెబుతున్నారు.

**డీకే విధేయత**
కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా ఎంపిక కానున్న డీకే శివకుమార్ కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ షూటర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ ఎప్పుడు కష్టకాలంలో ఉన్నా ముందుగా డీకే రంగంలోకి దిగుతారని చెబుతున్నారు. ఒక విధంగా కాంగ్రెస్ బాహుబలిగా కీర్తి గడించారు. గాంధీ కుటుంబానికి నమ్మిన బంటుగా కొనసాగుతున్నారు. మెజార్టీ శాసనసభ్యులు మద్దతు ఉన్నప్పటికీ మూడేళ్ల క్రితం పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉండిపోయారు. ఈ మధ్య కాలంలో ఎన్నో ఆఫర్లు వచ్చినా, కాంగ్రెస్ పార్టీపై విధేయతతో గడప దాటలేదని పరిశీలకులు చెబుతున్నారు. డీకే విధేయతకు ఎట్టకేలకు కాంగ్రెస్ పట్టం కట్టిందని విశ్లేషిస్తున్నారు.

**బలమైన ఆకాంక్ష**
దశాబ్దాలుగా కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్న డీకే శివకుమార్ ఎప్పటికైనా రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే బలమైన ఆకాంక్షతోనే పనిచేసినట్లు ఆయన గురించి తెలిసిన వారు చెబుతారు. ముఖ్యంగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఒంటిచేత్తో అధికారంలోకి తీసుకురావడంలో కేపీసీసీ అధ్యక్షుడిగా ఆయన వ్యూహాలు ప్రధాన పాత్ర పోషించాయని గుర్తు చేస్తున్నారు. ఆ సమయంలోనే ఆయన సీఎం పదవి కోసం గట్టిగా పట్టుబట్టినా, కాంగ్రెస్ అధిష్టానం సూచనతో వెనక్కి తగ్గారు. తన ఆకాంక్ష నెరవేర్చుకోడానికి మూడేళ్లుగా ఎంతో ఓపికగా నిరీక్షిస్తూ వచ్చారని అంటున్నారు.

**ట్రబుల్ షూటర్**
కాంగ్రెస్ పార్టీలో డీకే శివకుమార్‌కు "ట్రబుల్ షూటర్"గా తిరుగులేని స్థానం ఉంది. పార్టీ ఎప్పుడు సంక్షోభంలో పడినా డీకే రంగంలోకి దిగుతారు. గతంలో గుజరాత్ రాజ్యసభ ఎన్నికల సమయంలో పార్టీ నేత అహ్మద్ పటేల్ గెలుపు కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కర్ణాటకకు తీసుకువచ్చి క్యాంపు నిర్వహించారు. ఆ విధంగా డీకే పేరు జాతీయ స్థాయిలో మారమోగిపోయింది. ఆ తర్వాత మహారాష్ట్రలో విలాస్‌రావ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వం సంక్షోభంలో ఉన్నప్పుడు అక్కడి ఎమ్మెల్యేలను బెంగళూరు రిసార్ట్స్‌లో ఉంచి క్యాంప్ రాజకీయాన్ని విజయవంతంగా నడిపారు. గాంధీ కుటుంబానికి అత్యంత నమ్మకస్తుడైన నాయకుడిగా కీర్తి గడించారు.

**విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్**
డీకే శివకుమార్ తన విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ యూఐ) ద్వారా 1980ల్లో రాజకీయాల్లోకి వచ్చారు. అంటే దాదాపు 45 ఏళ్లుగా ఆయన కాంగ్రెస్ భావజాలంతోనే ప్రయాణిస్తున్నారు. 1985లో తొలిసారి సాతనూరు నియోజకవర్గం నుంచి జనతాదల్ నేత, మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడపై పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని శక్తిగా ఎదిగారు. ఇప్పటివరకు వరుసగా 8 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1989 తర్వాత రాజకీయంగా వెనక్కి తిరిగి చూసుకోలేదని అంటారు.

**వరుసగా 8 సార్లు ఎమ్మెల్యే**
తొలుత సాతనూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన డీకే తర్వాత కనకపుర నియోజకవర్గానికి మారారు. 1989, 1994, 1999, 2004 ఎన్నికల్లో వరుసగా 4 సార్లు కనకపుర నుంచి గెలిచారు 1994లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి మళ్లీ కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం కనకపుర నియోజకవర్గానికి మారారు. ఇప్పుడూ అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కనకపుర నుంచి 2008, 2013, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా 4 సార్లు గెలిచారు. 2023 ఎన్నికల్లో ఆయన ఇక్కడి నుంచి ఏకంగా 1.22 లక్షల పైచిలుకు ఓట్ల రికార్డు మెజార్టీతో విజయం సాధించడం గమనార్హం.

## జగన్ పీఏ కేఎన్ఆర్ నివాసంలో సిట్ తనిఖీలు

- మొదటి పేజి తరువాయి
(పీఏ) కె.నాగేశ్వరరెడ్డి (కేఎన్ఆర్) నివాసంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం తనిఖీలు చేపట్టింది. మద్యం లావాదేవీలకు సంబంధించి విజయవాడలోని ఆయన నివాసంలో అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు .మరోవైపు, సిట్ కార్యాలయంలో కేఎన్ఆర్‌ను అధికారులు విచారిస్తున్నారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి ఆయనను ప్రశ్నిస్తున్నారు. బుధవారం కూడా కేఎన్ఆర్‌ను సిట్ అధికారులు దాదాపు 9.5 గంటల పాటు విచారించిన విషయం తెలిసిందే. విచారణలో ఆయన పొంతనలేని సమాధానాలు ఇస్తున్నట్లు సమాచారం.సిట్ దర్యాప్తులో కేఎన్ఆర్ ఆస్తులకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయన భార్య శశికళ పేరిట తిరుపతి జిల్లాలో 10 ఎకరాల భూమి ఉన్నట్లు, ఆమె బ్యాంకు ఖాతాలో 2019-24 మధ్య సుమారు రూ. 19.86 కోట్లు జమ అయినట్లు అధికారులు గుర్తించినట్టు సమాచారం. వీటికి తోడు విజయ వాడలో ఒక కార్ షోరూంలో వాటా, హైదరాబాద్, తిరుపతి, బెంగళూరులో ఫ్లాట్లు, పలు జిల్లాల్లో ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన కేఎన్ఆర్, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనూహ్యంగా ఆస్తులు కూడబెట్టిన కోణంలో సిట్ దర్యాప్తు చేస్తోంది. ఒకవైపు విచారణ కొనసాగుతుండగానే, మరోవైపు నివాసంలో సోదాలు జరగడం ఈ కేసులో తీవ్రతను తెలియజేస్తోంది.

## జల వివాదాలు.. రాష్ట్రాలకు మోదీ కీలక సూచన

- మొదటి పేజి తరువాయి
ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్- అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

# బాదంపప్పు బాగోతాలు - 6

## "నేనొచ్చేస్తున్నా... " అంటున్న సునీల్..!

- బాణాసంచా షాపుల రెన్యువల్స్‌కు లక్ష రూపాయల బేరం..?
- వసూళ్లలో బాదంపప్పు వాటా ఎంత..?
- నెలవారీ తడుపుడు ఎవరెవరికి చేరుతోంది..?
- విధుల కంటే వ్యక్తిగత వ్యవహారాలకే ప్రాధాన్యత..?
- "బుజ్జి" పేరుతో మొబైల్‌లో సేవ్ చేసిన వ్యక్తి ఎవరు..?
- డౌన్ పేమెంట్ చెల్లించిన వ్యక్తికి ప్రతిఫలం ఏమిటి..?
- మాన్యువల్ ఎఫ్ఎంసీ మంజూరులో అసలు కథ ఏంటి..?
- తహసీల్దార్ అధికార పరిధి ఎంత వరకు..?
- ఐదు లక్షల వ్యవహారంలో వాటాల పంపకం జరిగిందా..?
- అధికారుల మౌనం వెనుక కారణాలేమిటి..?

**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం/తాడేపల్లిగూడెం మే 28:**
తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల్లో ఇప్పుడు మరోసారి చిలక్కొట్టుడు సునీల్ పేరు చర్చనీయాంశంగా మారిందనే ప్రచారం జరుగుతోంది. బాణాసంచా దుకాణాల లైసెన్స్ రెన్యువల్స్ వ్యవహారంలో భారీ మొత్తాల బేరసారాలు జరిగినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.బాణాసంచా షాపులకు రెన్యువల్ చేయాలంటే అక్షరాలా లక్ష రూపాయల వరకు డిమాండ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అంటే మొత్తం 15 షాపు ల నుంచి అక్షరాల 15 లక్షలు..! అలాగే గత ఏడాది రెన్యూవల్ కోసం పది లక్షల వరకు కొట్టేశారని సమాచారం..! అయితే ఈ వ్యవహారంలో వసూలైన సొమ్ము ఎక్కడికి వెళ్ళింది..? ఇందులో ఎవరెవరికి వాటాలు చేరుతాయనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

స్థానిక వర్గాల కథనం ప్రకారం, ఈ వ్యవహారంలో కొంత మొత్తం నెలవారీగా కొందరు అధికారులకు చేరుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో నిజానిజాలు ఏంటి..? సంబంధిత అధికారులు స్పందిస్తారా..?

ఇదే సమయంలో విధులు నిర్వహించాల్సిన సమయంలోనే వి.ఆర్.ఓ బుజ్జితో సునీల్ సన్నిహితంగా వ్యవహరిస్తున్నాడనే ప్రచారం కూడా చర్చకు దారి తీసింది. తన మొబైల్ ఫోన్‌లో "బుజ్జి" పేరుతో సేవ్ చేసుకున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.

అలాగే ప్రస్తుతం సునీల్ వినియోగిస్తున్న కారుకు డౌన్ పేమెంట్ చెల్లించిన వ్యక్తికి ప్రతిఫలంగా ఎలాంటి సహాయం చేశాడు..? ఆ సహాయం అధికార పరిధిలో జరిగిందా..? లేక వ్యక్తిగత సంబంధాల కారణంగానా..? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

మరోవైపు మాన్యువల్ ఎఫ్.ఎం.సి మంజూరు చేసే విషయంలో తహసీల్దార్‌కు ఉన్న అధికారాలపై కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చట్టబద్ధ ప్రక్రియలను పాటించారా..? లేక ప్రభావాలు పనిచేశాయా..? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

ఈ వ్యవహారంలో కొందరు అధికారులు, మధ్యవర్తులు, స్థానిక నాయకుల పేర్లు వినిపిస్తున్నప్పటికీ, సంబంధిత శాఖలు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే లంచాల ఆరోపణల మధ్య నిలబడితే ప్రజలు న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలి..? అర్హులైన వారికి అన్యాయం జరిగితే బాధ్యత ఎవరిది..? ప్రజల ఆస్తులకు, హక్కులకు భద్రత ఎక్కడ..? అనే ప్రశ్నలు ఇప్పుడు తాడేపల్లిగూడెం ప్రజల్లో చర్చకు దారి తీస్తున్నాయి.

**ఎపిసోడ్ - 16లో...**
**మున్సిపల్ కార్యాలయంలో కూడా బాదంపప్పు లింకులు ఉన్నాయా..?**
**మున్సిపల్ కార్యాలయంలో మరికొంతమంది లంచగొండి అధికారులు పెచ్చుమీరుతున్నారని సమాచారం.. నోటు లేనిదే... పేపర్ కదలని పరిస్థితి..?**
**కర్త కర్మ క్రియ గా త్రిమూర్తులు..? రానున్న ఎపిసోడ్ లలో వీరి బాగోతాలన్నీ ఆధారాలతో సహా... పాఠకుల ముందుకు..!**
**"పెన్ పవర్ ప్రశ్నించడం మన హక్కు "**

## యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి

- మొదటి పేజి తరువాయి
లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మహానాడు సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో "జెన్-జీ" యువతతో ఆయన ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ దార్శనికతను వివరించారు.

**క్లస్టర్ విధానంతో పారిశ్రామిక ప్రగతి**
రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత విధానంతో ముందుకు సాగుతోందని లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని, డేటా, ఐటీ, క్వాంటం టెక్నాలజీ, రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధన వనరుల వంటి రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు, వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లు ఏర్పాటవుతాయని, తద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) నిర్మితమవుతుందని అన్నారు.

"రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలో మార్పులు తెచ్చి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందిస్తామన్నారు.ః

**సోషల్ మీడియా ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తత అవసరం**
సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే తప్పుడు సమాచారం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని లోకేష్ హెచ్చరించారు. డీఎస్సీ విషయంలో ప్రతిపక్ష నేత నిరాధార ఆరోపణలు చేసి లక్షలాది మంది యువతను ఆందోళనకు గురిచేశారని విమర్శించారు. "మేం పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేశాం. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, వాస్తవాలను సరిచూసుకోవాలి," అని ఆయన యువతకు హితవు పలికారు.

## కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది

తెలంగాణ రాష్ట్రంలోని కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని అన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందని అన్నారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ, ఇక్కడ తయారయ్యే రైళ్లను దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందు తాయని అన్నారు. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయని అన్నారు.గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రైళ్లను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ రైళ్లలో రీజనరేటివ్ బ్రేకింగ్ ఉంటుందని అన్నారు. రైలు బ్రేకులు వేసినప్పుడు ఉత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే ఆధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నామని అన్నారు.

## ఎకరం రూ.237 కోట్లు..
## రాయదుర్గంలో రికార్డు ధర

- మొదటి పేజి తరువాయి
ఈ క్రమంలో టీజీఐఐసీ భూముల వేలానికి అనూహ్య స్పందన లభించింది.ఈ వేలంలో భూమిని గౌర వెంచర్స్ దక్కించుకుంది. గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఇదే ప్రాంతంలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికిన విషయం తెలిసిందే. ఆరోజు 7 ఎకరాలకు రూ.1,357.59 కోట్లు వచ్చింది.టీజీఐఐసీ వేలం వేసే భూములు మంచి డిమాండ్ ఉంటోంది. సర్వే నెంబర్ 83/1లోని ప్లాట్ 1ఏ, 1ఎఫ్‌లోని 6.29 ఎకరాలు, ప్లాట్ నెంబర్ పీ4లోని 5.09 ఎకరాలు సహా మొత్తం 11.38 ఎకరాల భూమి వేలానికి నోటిఫికేషన్ వచ్చింది. ఎకరాకు రూ.139 కోట్ల ధరను నిర్ధారించారు. ఈ వేలం ద్వారా రూ.2 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని టీజీఐఐసీ అంచనా వేస్తోంది. ప్లాట్ నెంబర్ పీ4లోని భూములకు జూన్ 1న ఆన్ లైన్ లో వేలం నిర్వహించనున్నారు.

## న్యాయవ్యవస్థలోనూ అవినీతి ఉంది

- మొదటి పేజి తరువాయి
ఈ సందర్భంగా న్యాయవ్యవస్థపై కోర్టు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

న్యాయమూర్తులను పవిత్ర గోవులుగా భావించకూడదు.. న్యాయవ్యవస్థలో అవినీతి ఉందనేది పచ్చి నిజం అంటూ జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్, జస్టిస్ వి. లక్ష్మీనారాయణన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. గతంలోనూ, ఇప్పుడు కూడా అవినీతిపరులైన న్యాయమూర్తులు ఉన్నారని.. తమకు కూడా అటువంటి ఉదంతాలు తారసపడ్డాయని న్యాయస్థానం అంగీకరించింది. అయితే అలాంటి వారిని మద్రాస్ హైకోర్టు ఫుల్ కోర్ట్ క్రమం తప్పకుండా పదవి నుండి తొలగిస్తూ, నిరంతర నిఘా ఉంచుతోందని స్పష్టం చేసింది. అంతేకాదు, న్యాయవాదుల సంఘంలోని కొందరి సహకారం లేకుండా ఈ అవినీతి జరగదని కోర్టు అభిప్రాయపడింది.కళాత్మక స్వేచ్ఛ గురించి ప్రస్తావిస్తూ.. సామాన్య ప్రజల నిర్మొహమాటమైన విమర్శలను సైతం గౌరవప్రదంగా ఎదుర్కొనేలా న్యాయవ్యవస్థ ఉండాలని ధర్మాసనం తెలిపింది. సినిమాలో ఒక కల్పిత కోర్టులోని పాత్రలను అవినీతిపరులుగా చూపించినంత మాత్రాన, అది మొత్తం వ్యవస్థను కించపరిచినట్లు కాదని స్పష్టం చేసింది.తమిళ సినిమాల్లో విషయాలను కాస్త నాటకీయంగా, అతిశయోక్తిగా చూపించడం సర్వసాధారణమని.. అది ఒక కళాకారుడి భావప్రకటనా స్వేచ్ఛ కిందకే వస్తుందని కోర్టు పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం పౌరులకు తమ అభిప్రాయాలను మాటలు, రాతలు లేదా చిత్రాల ద్వారా వ్యక్తపరిచే హక్కు ఉందని గుర్తు చేసింది.చివరగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) ఇప్పటికే ఈ సినిమాకు అనుమతి ఇచ్చిందని.. కాబట్టి సృజనాత్మకతను అణచివేసేలా సినిమాను నిషేధించడానికి లేదా నియంత్రించడానికి ఎలాంటి ఆధారం లేదని చెబుతూ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

## సీఎం పదవికి రాజీనామా చేశాను...

- మొదటి పేజి తరువాయి
లోక్‌భవన్‌కు వెళ్లిన ఆయన, తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కార్యాలయంలో అందజేశారు. గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో, ఆయన ప్రత్యేక కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు సిద్ధరామయ్య స్వయంగా వెల్లడించారు. అనంతరం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్టానం సూచనల మేరకే తాను రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సిద్ధరామయ్య కొంత భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. 2006లో కాంగ్రెస్ పార్టీలో చేరానని, అప్పటి నుంచి పార్టీ తనను ఎంతో ఆదరించిందని గుర్తుచేసుకున్నారు. మంత్రిగా, రెండుసార్లు సీఎంగా, ప్రతిపక్ష నేతగా తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. ఏడు కోట్ల కన్నడ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కడం అదృష్టమన్నారు. తాను ముఖ్యమంత్రి అవుతానని కలలో కూడా అనుకోలేదని సిద్ధరామయ్య అన్నారు. తన కుటుంబంలో ఎవరికీ రాజకీయ నేపథ్యం లేదని, తాను గ్రామీణ జీవితం నుంచి వచ్చానని, పొరపాటున రాజకీయాల్లోకి అడుగుపెట్టానని వ్యాఖ్యానించారు.తన రాజకీయ జీవితంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ, ముఖ్యంగా తనకు సీఎం అయ్యే అవకాశం కల్పించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిగా మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించానని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వాన్ని తాను బలంగా నమ్ముతానని, సమాజంలో అసమానతలు తొలగిపోయి అందరికీ సమాన అవకాశాలు దక్కాలన్నదే తన ఆకాంక్ష అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. తన రాజీనామాను గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం తనకుందని ఆయన తెలిపారు.

## అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా జగన్ వినలేదు

- మొదటి పేజి తరువాయి
24 నెలల కూటమి పాలనలో రాష్ట్రానికి రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. పేదలకు రూ. 5కే కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా.. ఆనాడు జగన్ వినిపించుకోలేదని అచ్చెన్న విమర్శించారు. అన్న క్యాంటీన్లను తొలగించారని దుయ్యబట్టారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకే జగన్ మూడు రాజధానులు అన్నారని విమర్శించారు. మూడు ప్రాంతాల్లోనూ ఎన్నికల్లో జగన్ కు ఎదురుదెబ్బ తగిలిందని ఎద్దేవా చేశారు.

2014-19 మధ్య కాలంలో టీడీపీ హయాంలో ఏపీలో ఎంతో అభివృద్ధి జరిగిందని... కానీ దాన్ని మనం చెప్పుకోలేదని అచ్చెన్న అన్నారు. అదే సమయంలో జగన్ చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో టీడీపీకి నష్టం జరిగిందని చెప్పారు. ఈసారి ప్రజలకు అలాంటి ఛాన్స్ ఇవ్వొద్దని... మన ప్రభుత్వం చేసిన మంచి పనులను, అభివృద్ధిని ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలని అన్నారు. రాష్ట్రంలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాకుండా పాతిపెడదామని చెప్పారు.

## మహానాడు సంచలన రికార్డు సృష్టించింది

- మొదటి పేజి తరువాయి
చేయించుకున్నారని తెలిపారు. మహానాడులో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు.

పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉందని లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచే ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. సిద్ధాంత పరంగానే తాము సంస్కరణలు తీసుకొస్తున్నామని... ఎన్నికల కోసం కాదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని వెల్లడించారు. జెన్ జీ యువత ఏం ఆశిస్తుందో ఆలోచించి దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సిద్ధంగా ఉందని లోకేశ్ తెలిపారు. జగన్ మాదిరి తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోబోమని చెప్పారు. టీడీపీ ప్రజాస్వామ్యబద్ధంగానే ముందుకు సాగుతుందని అన్నారు. జగన్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల పేపర్లను లాక్కుని ఎలాంటి అరాచకాలకు పాల్పడ్డారో అందరం చూశామని చెప్పారు. డీఎస్సీపై జగన్ వేయించిన కేసులన్నింటినీ కోర్టు కొట్టివేసిందని తెలిపారు.

జగన్ తన కుటుంబ చరిత్రను తానే తవ్వి తీయించారని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాజారెడ్డి అరాచకాలు, బైరైటీస్ గనుల కోసం చేసిన హత్యలు అన్నింటినీ ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని అన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**మాజీ ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన జిల్లా సంయుక్త కలెక్టర్ తిరుమాని శ్రీపూజ**

**పాడేరు, పెన్ పవర్, మే 28:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ తిరుమాని శ్రీపూజ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆమెతో పాటు కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, కలెక్టరేట్ అధీక్షకులు ఇతర అధికారులు నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సేవ, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎన్టీఆర్ చేసిన కృషిని స్మరించుకున్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు. ఎన్టీఆర్



ప్రజా జీవితంలో చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని అన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, కలెక్టరేట్ అధీక్షకులు లక్ష్మణరావు, కలెక్టరేట్లోని పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మంత్రి అచ్చెన్న ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించిన కార్యకర్తలు వైసీపీపై ధ్వజమెత్తిన అచ్చన్న

## టెక్కలి నియోజకవర్గ శ్రేణులకు మంత్రి అచ్చెన్న అభినందన




**టెక్కలి, పెన్ పవర్ మే 28 :** మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో లైవ్ టెలికాస్ట్ ద్వారా హైబ్రీడ్ పద్ధతిలో రెండు రోజులుగా నిర్వహించిన మహానాడుని టెక్కలి నియోజకవర్గం లో పది క్లస్టర్లు ఏర్పాటు చేసి టిడిపి శ్రేణులతో ముఖ్య నాయకులు అనుసంధానం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలక ప్రసంగం చేశారు. టిడిపి శ్రేణులకు తన తరఫున అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం దిశానిర్దేశం చేశారు. ఆ రోజు రాక్షస పాలన కారణంగా..ఎన్నో అవస్థలు పడ్డామని వాటిని దాటుకుని ఇవాళ పాలన సాగుతోందని మంత్రి అన్నారు. వైసీపీ పాలనలో విధ్వంశాలు, అరాచకాలు తప్ప అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసారని ఆయన తీవ్రంగా దుయ్య బట్టారు. రోజుకో అబద్ధం పూటకో తప్పుడు ప్రచారం చేస్తూ ఇంకా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న గొడ్డలి పార్టీకి పాతాళానికి అణగదొక్కే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు

టెక్కలి కోటబొమ్మాళి నందిగాం సంతబొమ్మాళి మండలాల్లో ఏర్పాటు చేసిన 10 క్లస్టర్లకు అనూహ్య స్థాయిలో కార్యకర్తలు చేరుకుని డిజిటల్ మహానాడును విజయవంతం చేశారు. ఎవరికీ ఏ ఇబ్బందులూ లేకుండా కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా ఈ కార్యక్రమం సాగడంపై టెక్కలి నియోజకవర్గ వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధతతో పనిచేసి, ఎంతో క్రమశిక్షణతో నడుచుకున్న వైనంపై మంత్రి అచ్చెన్నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. మహానాడు విజయవంతం వెనుక యువ నేత నారా లోకేశ్ ఆలోచనలు ఎంతగానో దోహదపడ్డాయని, గ్రామీణాంధ్రలో మారుమూల ప్రాంతాలలో సైతం తెలుగు దేశం జెండా రెపరెపలాడించిన ఘనత కార్యకర్తలదేనని, ఇందుకు తగ్గ కార్యాచరణ రూపొందించడంలో యువ నేత లోకేశ్ విజయవంతం అయ్యారని మంత్రి అచ్చన్న కితాబిచ్చారు. ఇంధన పొదుపులో భాగంగా ప్రధాని మోదీ పిలుపు అందుకుని సంబంధిత కార్యచరణను అమలు చేసిన మొదటి రాజకీయ పార్టీగా (కూటమి భాగస్వామ్య రాజకీయ పార్టీగా) తెలుగు దేశం పార్టీ నిలిచి, పార్టీ అతి పెద్ద పండుగను మహానాడును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి అచ్చెన్న కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రేమ, ఆప్యాయతలకు ప్రతిరూపం సిరమ్మ

**బిమిలి, పెన్ పవర్, మే 28 :** ప్రేమ, ఆప్యాయతలు, బంధాలు, అనుబంధాల కు ఎంతో విలువనిచ్చే వ్యక్తిత్వంతో అందరి మనసులు గెలుచుకుంటున్నారు చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ.చీపురుపల్లి నియోజకవర్గం, చీపురుపల్లి టౌన్‌కు చెందిన బి.వి. గోవిందరాజులు, విజయ దంపతుల ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్య క్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుమార్తె సిరమ్మ వారికి ఫ్రిజ్‌ను బహుకరించారు.

ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, "అందరి క్షేమమే తన ఆనందంగా భావించే సిరమ్మ, దాతృత్వం మరియు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం" అని కొనియాడారు. ని



స్వార్థ సేవను లక్ష్యంగా పెట్టుకుని ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

# కొమ్మిక ప్రాంతంలో పులి సంచారం...!



**అప్రమత్తంగా ఉండాలంటూ రెవెన్యూ అధికారులు హెచ్చరిక.**

**కొయ్యూరు,పెన్ పవర్ మే 28:** కొయ్యూరు మండలంలోని కొమ్మిక పరిసర ప్రాంతాల్లో పులి సంచారం ఉన్నట్టుగా ఉన్న సమాచారం మేరకు ఆయా ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రెవెన్యూ అధికారులు ఒక ప్రకటనలో హెచ్చరిక చేస్తున్నారు. ఈ మేరకు మండల తహసీల్దార్ మురళీబాబు కొమ్మిక, కంఠరాం,బాలారం,చింతలపూడి, తదితర పంచాయితీల రెవెన్యూ విలేజీ అసిస్టెంట్స్ కు పులి సంచార సమాచారంపై తగిన ఆదేశాలు జారీ చేసినట్టు రెవెన్యూ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు సోమలింగం తెలియజేశారు. ఫారెస్టు ఉన్నతాధికార్లు రెవెన్యూ శాఖ అధికార్లు కు ముందస్తు సమాచారం, సూచనపై కొయ్యూరు మండలంలోని పలు గ్రామాల సరిహద్దుల్లో పులి సంచారంపై ఈ ప్రాంతంలో తిరుగుతుందని కొమ్మిక గ్రామానికి చెందిన వ్యక్తి కి కనిపించిన సమాచారాన్ని తహసీల్దార్ కు తెలియజేసిన నేపథ్యంలో ఆయా ప్రాంత ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని వి ఆర్ ఓ సోమలింగం ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏ ఒక్కరు సింగల్ గా తిరగ వద్దని, మీ వ్యవసాయ పనుల మీద మీరు వెళ్ళవద్దని తెలియజేస్తున్నారు. ఈ ముందస్తు సమాచారాన్ని గ్రహించి ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎవరూ వెళ్లలేదని వి ఆర్ ఓ సోమలింగం ఈ ప్రకటనలో తెలియజేశారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**జి.మాడుగుల పెన్ పవర్ మే (28)** మండల కేంద్రంలోని మజీద్-ఆల్-నిమృహ మసీదులో బక్రీద్ (ఈద్-ఉల్-హజా) పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని సుమారు 200 మంది ముస్లిం సోదర సోదరీమణులు హాజరై ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మసీదు ఇమామ్ మొహమ్మద్ యాకూబ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కుద్బా పట్టించారు. బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి, దైవచింతనకు ప్రతీక అని వివరించారు. ప్రవక్త ఇబ్రహీం చేసిన అత్యున్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పండుగలో భాగంగా ముస్లింలు ప్రత్యేక నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు చేశారు. సమాజంలో సోదరభావం, ప్రేమ, సమానత్వాన్ని పెంపొందించే పండుగగా బక్రీద్ నిలుస్తుందని మత పెద్దలు పేర్కొన్నారు.



# తాగునీటి కష్టాలు - పట్టించుకోని అధికారులు

- తక్షణమే తీములవారలో మంచినీటి సౌకర్యం కల్పించాలి.
- గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిద మాధవరావు, మణుగూరు బాబూజీ.

**పెదబయలు/ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 28.** అల్లూరి జిల్లా, పెదబయలు మండలం, బొంగరం పంచాయతీ, తీములవార గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిద మాధవరావు, మడుగురు బాబుజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. తీములవార గ్రామంలో తాగునీటి కష్టాలు ఉన్నాయని, గ్రామంలో వీధి కొళాయిలులేక, ఉన్నవి మరమ్మతులకు గురైందన్నారు. ఉన్న ఊట గెడ్డ కూడ ఎండ తీవ్రత వలన ఇంకిపోవడంతో నీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. తాగునీటి సమస్య జఠిలంగా మారిందనీ, గ్రామంలో కొళాయిలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ జనాభాకు సరిపడా తాగునీటి వసతి కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి బావులు, చెరువుల నుండి నీటిని సేకరించి వాడుతున్నమని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఊట నీళ్లు తాగడం వల్ల అనేక రకాల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పంచాయతీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తీములవార గ్రామంలో పాడైన వీధి కొళాయిలు తక్షణమే మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట కొత్త కొళాయిలను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను



శాశ్వతంగా పరిష్కరించాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్ధు కిషోర్, గ్రామ ప్రజలు అమ్మిడేలు చిట్టిబాబు, నడిపి నాయుడు, లోకేశ్వరావు, బూడిదే సత్యనారాయణ, సత్యం నాయుడు, బాలరాజు, మత్య కొండబాబు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# చింతపల్లి ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు.

**చోద్యం చూస్తున్న అధికారులు.**

**ఆదివాసి గిరిజన సంఘం మండిపాటు.**

**చింతపల్లి పెన్ పవర్ మే 28.** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలాలలో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ 1/70 చట్టం అమలు లో ఉన్నప్పటికీ గిరిజన ఇతరులు యదేచ్ఛగా ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. ఆదివాసీ గిరిజనులు ప్రభుత్వ స్థలాలలో చిన్న గుడిసె లేదా వ్యాపార నిమిత్తం చిన్నబడ్డీలను నిర్మించుకోవడానికి ప్రయత్నిస్తే అధికారులు హడావిడి చేసి వెంటనే నోటిస్సులు జారీచేసి నిర్మాణాలను తొలగించాలని ఆదేశాలను ఇస్తున్నారు అన్నారు. గిరిజనేతరులు అదే ప్రభుత్వ భూములు అక్రమ కట్టడాలు నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై తమకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అన్నారు. వివక్ష లేకుండా అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న వారిపై చర్యలు చేపట్టి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గిరిజనేతరులకు కొమ్ముకాస్తున్న అధికారులపై గిరిజన సంఘం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.



# కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పై ఈడి దాడులు ప్రజాస్వామ్యమా..?




హుకుంపేట పెన్ పవర్ మే 28 : అల్లూరి జిల్లా హుకుంపేట మండలం: కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ ఇళ్ళ పై ఈడి దాడులు చేపట్టడం అన్యాయమని, ఈ చర్యలను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని పార్టీ కేంద్రకమిటి పిలుపుమేరకు సిపిఎం హుకుంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు.
సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి లక్ష్మణ్రావు టి క్రిష్ణరావు, ఎస్ హైమావతి మాట్లాడుతూ
దేశంలో ఆదర్శంగా పేరు ప్రఖ్యాతిగాంచిన కేరళ రాష్ట్రంపై కేంద్ర బిజెపి ప్రభుత్వం మరియు కేరళ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, సంయుక్తంగా దాడులకు పాల్పడుతుందన్నారు.
ఇది దుర్మార్గమైన చర్చ అని వారు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన కొన్ని రోజుల్లోనే ప్రతిపక్ష మాజీ ముఖ్యమంత్రి పై ఇటువంటి దాడులు చేయించడం అమానుషమన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతమని అన్నారు. కేరళ రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ బిజెపితో చేతులు కలిపి ఈ నీచమైన దాడులకు పాల్పడిందని వారు మండిపడ్డారు.
మాజీ ముఖ్యమంత్రి ఇంటి తో పాటు కుటుంబ సభ్యుల ఇళ్లపై కూడా ఈడి దాడులు చేయడం దారుణమని అన్నారు.
ఇది కేవలం కుట్రపూరితమైన దాడిలో భాగమేనని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారూ, వెంటనే కేరళ మాజీ ముఖ్యమంత్రి పై అక్రమ దాడులను ఆపాలని,డిల్లీలో అరెస్టు చేసిన సీపీఎం పార్టీ నాయకులను బెసరతుగా విడుదలచేసి,వారిపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ నాయకులు కె ఆసు,ఎస్, చంద్రుబాబు,పి చిరంజీవి,టి.అప్పలకొండపడల్ ,జి, ఆనంద్,ఎస్. కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ పెట్టుకోండి... ప్రాణాలు కాపాడుకోండి

- పాడేరులో ఎస్పీ అమిత్ బర్దార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో అవగాహన బైక్ ర్యాలీ



**పాడేరు, పెన్ పవర్, మే 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈరోజు పాడేరు కేంద్రంలో హెల్మెట్ వినియోగంపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కాలేజీ మైదానం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది.
ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దార్ స్వయంగా హెల్మెట్ ధరించి బైక్ నడిపి ప్రజలకు రోడ్డు భద్రతపై బలమైన సందేశం ఇచ్చారు. ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది, యువత, స్థానిక ప్రజలు పాల్గొని హెల్మెట్ వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.
మాట్లాడిన ఎస్పీ, హెల్మెట్లు ధరించకపోవడం వల్ల అనేక మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను గుర్తుంచుకుని బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.
హెల్మెట్ వినియోగ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించిన ఎస్పీ, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపేవారిపై చట్టపరమైన చర్యలు, కేసులు నమోదు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టులతో గిరిజన ఉనికే ప్రమాదం - - అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం

- ఏజెన్సీ ప్రాంతాల్లో 5వ షెడ్యూలు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు
- గిరిజనులకు నష్టం చేకూర్చే ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి.



**పాడేరు,పెన్ పవర్, మే 28:** హుకుంపేట మండలం మజ్జివలస గ్రామంలో ప్రతిపాదిత జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాల్లో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా బృందం విస్తృతంగా పర్యటించింది. సంఘం జిల్లా అధ్యక్షులు మసాడా ఈశ్వరావు మరియు ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో ప్రాజెక్టు వల్ల స్థానిక గిరిజన గ్రామాలకు కలిగే నష్టాలను, వారి ఆవేదనను గ్రామస్తుల ద్వారా స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, పర్యావరణానికి మరియు గిరిజన మనుగడకు తీవ్ర ముప్పు తెచ్చే ఇలాంటి భారీ ప్రాజెక్టులను ఏజెన్సీ ప్రాంతాల్లో అనుమతించడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. ఐదవ షెడ్యూలు ప్రాంతాలలో గ్రామసభల అనుమతి లేకుండా, స్థానిక గిరిజనుల హక్కులను కాలరాస్తూ ప్రాజెక్టులు చేపట్టడం సరైన పద్ధతి కాదన్నారు.
ప్రధాన డిమాండ్లు:
1. గిరిజన ప్రాంతాల స్వయంప్రతిపత్తిని, హక్కులను బలహీనపరిచే విధంగా ఉన్న ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 02, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 13 మరియు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 51 లను ప్రభుత్వం తక్షణమే స్పందించి రద్దు చేయాలి.
2. స్థానిక ఆదివాసీలను నిరాశ్రయులను చేసే ఏజెన్సీ పరిధిలోని అన్ని రకాల జలవిద్యుత్ ప్రాజెక్టు ప్రతిపాదనలను శాశ్వతంగా విరమించుకోవాలి.
గిరిజన భూ బదిలీ నియంత్రణ చట్టాలను గౌరవిస్తూ, బాధితులకు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని నాయకులు స్పష్టం చేశారు.
ఈ పర్యటనలో స్థానిక గిరిజన పెద్దలు మజ్జి సురేష్ కుమార్, పూర్ణచంద్ర, యువకులు మరియు సంఘ ప్రతినిధులు వి. కొండలరావు, కె. ఈశ్వరావు, గురుదొర, చ. యువరాజు, కె. రామ్మూర్తి నాయుడు, ఎల్.వి. దొర, టి. రామస్వామి, జె. తెల్లబాబు, ఎం. మోహన్, వందేమాతరం శ్రీను, జి. రాజబాబు, ఎస్. రమణ, డి. భూచేశ్వరావు, డి. దేవుళ్ళు, ఎన్. అప్పన్న, ఎస్. కోటి, చ. మధుబాబు, కె. మల్లేశ్వరావు, పి. తిరుపతిరావు, టి. చక్రధర్, పి. ఆనందు, పి. నందూ, నాగేశ్వరావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడగళ్ల వానకు పగిలిన ఇంటి రేకులు.

ప్రభుత్వమే ఆదుకోవాలి అంటున్న రిమలి కొండబాబు.



**హుకుంపేట పెన్ పవర్ మే 28 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గూడా గ్రామంలో లక్ష్మీవారం నాడు కురిసిన భారీ వడగళ్ల వానకు రీమలి కొండబాబు అనే నిరుపేద గిరిజనుడి ఇంటి రేకులు పగిలిపోయాయి దీంతో. రిమలి కొండబాబు. గతంలో అప్పు చేసి మరి ఇంటికి రేకులు వేయించుకున్నానని అప్పు ఇంకా తీరని లేదు వడ్డీ కడుతూ ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశాడు ఇంతలోనే వడగలు వాన కురవడంతో ఇంటి రేకులు పగిలిపోయాయని కన్నీరు మున్నీరై. ఆవేదన వ్యక్తం చేశారు దీంతో గ్రామస్తులు ప్రభుత్వమే ఆర్థికంగా రీమలి కొండబాబును ఆదుకోవాలని అంటున్నారు. గతంలో అప్పు చేసి చిన్న పాటి రేకుల ఇంటిని నిర్మించుకున్నారని ఇంతలోనే ప్రకృతి ఆయనపై పగ పట్టినట్టు రేకులను. పగలగొట్టయా అంటూ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదే గ్రామానికి చెందిన గడుతూరి నాగేశ్వరరావు అప్పన్న ఇల్ల రేకులు కూడా పగిలిపోయి అంటూ గ్రామస్తులు సమాచారాన్ని తెలియజేశారు ఏదేమైనా ఈ నిరుపేద గిరిజన కుటుంబాలను కలెక్టర్ స్పందించి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని గూడ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ స్ఫూర్తిదాయకం - గిరిజనులకు ఉద్యోగాలు కల్పించింది ఎన్టీఆరే: టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి



**పాడేరు, పెన్ పవర్, మే 28:**
అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండల కేంద్రంలో జరిగిన మహానాడు ఎన్టీఆర్ జయంతి సభలో టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి పాల్గొని మాట్లాడారు.
ఎన్టీ రామారావు తెలుగు ప్రజలకు రాజకీయ చైతన్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. రాష్ట్ర ప్రజల కోసమే కాకుండా ఆదివాసీల కోసం 275 జీవో తీసుకువచ్చి గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే అని కొనియాడారు. ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలనే లక్ష్యంతో టీడీపీ ఏర్పడిందని, టీడీపీ హయాంలోనే రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందిందని తెలిపారు.
జీవో నెంబర్ 3 తీసుకువచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, జీవో నెంబర్ 3 ద్వారా గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తీసుకువచ్చారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జీవో నెంబర్ 3 రద్దయినా కనీసం రివ్యూ పిటిషన్ వేయలేదని విమర్శించారు.
తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో స్పెషల్ డీఎస్సీ, జనరల్ డీఎస్సీ, మహిళా డీఎస్సీ, ఒంట్రినేడ్ డీఎస్సీ ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే అన్నారు. నేడు చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందుతుందని పేర్కొన్నారు.
కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపిచ్చారు. జీవో నెంబర్ 3 స్థానంలో గిరిజన ప్రాంతంలో గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవాలని మహానాడు వేదికగా కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజలతో మమేకమై ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, ప్రధాన కార్యదర్శి కొంతేరి జగన్రాయ్, టీడీపీ సీనియర్ నాయకులు గడ్డంగి రామ్మూర్తి, కిల్లో బలరాం, పాంగి శాస్త్రీబాబు, అడికాటియ తిరుపతి, శంకర్, రామారావు, చిన్ని, శివశంకర్, వందేడ లక్ష్మణ్, పాత్రుడు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

**టెక్కలి, పెన్ పవర్ మే 28 :** నందిగాం మండలం జయపురం బాలుర గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గవరేసు విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. సీతంపేట ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు గురువారం సహోపాధ్యాయులతో కలిసి భీంపురం, కేదారి, సవరకొత్తూరు, దీనబంధుపురం, వెంకటాపురం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఉచిత వసతి, నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తోట



సింహాచలం, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు

## కొయ్యూరులో ఘనంగా మహానాడు



**ఎన్టీఆర్ ఆశయాలే టిడిపికి దిక్సూచి**
**రెండో రోజు పండగ వాతావరణం లో వేడుకలు**
**వర్చువల్ స్క్రీన్ పై అధినేత ప్రసంగాలను వీక్షించిన హాజరైన టిడిపి శ్రేణులు**

**కొయ్యూరు, పెన్ పవర్ మే 28:** తెలుగు జాతి గర్వకేతనం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలే పార్టీకి దిక్సూచి అని మాజీ జడ్పిటిసి దాడి శ్రీరామ్మూర్తి, మాజీ ఎంపీపీ గోలిసింగి సత్యనారాయణ అన్నారు. గురువారం మహానాడు రెండో సభలు రాజేంద్రపాలెం వెలుగు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని ఘన నివాళులర్పించారు. రెండో రోజు కొనసాగిన మహానాడు ప్రధాన తీర్మానాలను పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు పార్టీ ముఖ్య నాయకులు చేసిన ప్రసంగాలను ఏర్పాటు చేసిన వర్చువల్ స్క్రీన్ల ద్వారా పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి తోట దొరబాబు,అనిశెట్టి చిరంజీవి, మాజీ ఎంపీటీసీ శివరామరాజు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం... గ్యాస్ వినియోగదారుల ఇబ్బంది...!

**ప్రభుత్వ అధికారులపై మండిపడుతున్న మాజీ ఎంపీటీసీ శివరామరాజు**

**కొయ్యూరు, పెన్ పవర్ మే 29 :** అధికార్ల నిర్లక్ష్యం వాలన గ్యాస్ కోసం మండల ప్రజలు తీవ్రఇబ్బందికి గురవుతున్నారని మాజీ ఎంపీటీసీ శివరామరాజు మండిపడ్డారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ...ఇది ప్రభుత్వనీకి చెడ్డ పేరు మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ అతి సమీపంలో ఉన్న జిసిసి గోడౌన్ ని గ్యాస్ గోడౌన్ గా వినియోగంలోకి తీసుకొని రావాలన్నారు. అక్కడ హెచ్ పి గ్యాస్ గోడౌన్ గా ఉపయోగిచాలి మరియు నాతవరం లోనీ ఇండియన్ గ్యాస్ గత 2నెలలుగా కొయ్యురు మండల కేంద్రనికి రాలేని పరిస్థితి వెంటనే నాతవరం లో వున్నా గ్యాస్ కనెక్షన్లు అన్ని కొమ్మిక గ్యాస్ గోడౌన్ భాదిలిచేయ్యాలి అని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గూడెం కొత్త వీధి నుండి రావాలిచినా హెచ్పి గ్యాస్ రావటం లేదు తక్షణమే గ్యాస్ పంపిణిజరిగే విధంగ చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి గ్యాస్ సరఫరా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండల కేంద్రంలోని గ్యాస్ సరఫరా ఇలా ఉంటే మారుమూలన ఉన్న పంచాయితీల్లో ఎలా ఉంటుందో ఒక్కసారి అధికారులు దృష్టి సారించాలన్నారు.



## టెక్కలి లో తిలక్ నిరంతరాయంగా నీటి సరఫరా




**టెక్కలి, పెన్ పవర్ మే 28 :** టెక్కలి మండల కేంద్రం లోని పలు వీధుల్లో తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న కారణంగా వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో నీటి సరపరా నిరంతరాయంగా కొనసాగుతుంది. ఆయా వీధుల్లో ప్రజల కోరిక మేరకు తిలక్ రు వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయించి నీటి సరఫరాను చేయిస్తున్నారు.. వైఎస్ఆర్సిపి స్థానిక నాయకులు కార్యకర్తలు ఆయ వీధుల్లో మంచినీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నారు.

## చొక్కరవానిపేటలో ఉచిత వైద్య శిబిరం



**టెక్కలి, పెన్ పవర్ మే 28 :** సంతబొమ్మాళి మండలం చొక్కరవానిపేట శ్రీ రాధ వేణు గోపాల దేవాలయం ఆవరణలో గురువారం జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేషవిలో ఎండల తీవ్రతంగా ఉండటం వలన గొడుగు టోపీ తలపాగా విరివిగా వాడాలన్నారు. మంచినీరు త్రాగాలని,నీడలో ఉండి సాధ్యమైనంత విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. వైద్యులు వైద్య పరీక్షలు చేసి 60 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, డా. గాయత్రి జనరల్ మెడిసిన్, డా .సంతోషి, జగదీష్, విజయలక్ష్మి, పిఆర్వో రమేష్ , చొక్కార గణపతి స్వామి, సూరాడ ప్రసాద్ రావు,ముత్తన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.ద

## హుకుంపేటలో భారీ వడగళ్ల వాన



**హుకుంపేట పెన్ పవర్ మే 28:** ఆలూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం
హుకుంపేట మండల కేంద్రంలో లక్ష్మీవారం నాడు. భారీ వరగళ్ల వాన కురిసింది దాదాపు ఒక్కొకటి పెద్ద గోలికాయ సైజు అంత ఉండడంతో ప్రజలు ఆశ్చర్యంతో కాసేపు వడగలతో ఆడుకున్నారు అయితే దాదాపుగా 15 ఏళ్లగా ఇంతటి వడగళ్ల వానని చూడలేదని. వయసులో అనుభవం కలిగిన వారు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.
నేలతల్లీకు తెల్లని తీవాచి పరిచినట్టు వడగల్లు. అలుముకున్నాయి మరి కొందరైతే నేల తల్లి మల్లెపూలను పెట్టుకుందా? అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఏదేమైనా మండువాసవిలో వడగళ్ళ వాన కొంత ఉపశమనాన్ని ఇచ్చిందంటూ ప్రజలు అంటున్నారు ఇలా ఉండగా మామిడి రైతులు వల్ల తీవ్ర నష్టాన్ని చవిచూసే అవకాశాన్ని లేకుండా లేదని విజ్ఞానవేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


# జీ.కే.వీధి మండల అభివృద్ధే ధ్యేయంగా మహానాడు తీర్మానం

**ఐదేళ్ల వైసీపీ పాలనలో జీ.కే.వీధి మండలానికి అభివృద్ధి శూన్యం**

**మహానాడులో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర పరిశీలకురాలు కొణతల రత్నకుమారి**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 28**:గూడెం కొత్తవీధి మండలంలోని కళ్యాణ మండపం వేదికగా టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరి కొండలరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మరియు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకురాలు కొణతల రత్నకుమారి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుని ఆదుకుంటారని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల తెలుగు మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ పంచాయతీల పరిధిలోని వివిధ సమస్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మండలానికి ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ఈ మహానాడు ద్వారా గూడెం కొత్తవీధి మండల అభివృద్ధికి పునాదులు వేయాలని నాయకులు, కార్యకర్తలు తీర్మానించారు. మండల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరి కొండలరావు, ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, క్లస్టర్ ఇన్‌చార్జిలు గంట నళిని, వడేలు పాండురాజు, చిటికెల రాము, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు, మార్కెట్ డైరెక్టర్ మొట్టడం శరబన్నదొర, మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు, మండల సీనియర్ నాయకులు ముక్కలి మహేష్, మొట్టడం రామకృష్ణ, ముక్కలి కళ్యాణి, కొర్ర బలరాం (ఎస్టీ సెల్), సిరిబాల బుజ్జిబాబు (మాజీ సర్పంచ్), మాతే కామరాజు, కించె భీమన్న, గెమ్మెల చంద్రరావు, దేశగిరి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## చీపురుపల్లి నియోజక వర్గంలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ...



**చీపురుపల్లి పెన్ పవర్ మే 28:** .చీపురుపల్లి నియోజకవర్గంలో ముగిసిన రెండో రోజు 'మహానాడు-2026' క్లస్టర్ సమావేశాలు

మెరకముడిదాం, గుర్ల మండలాల్లో అత్యంత ఉత్సాహంగా ముగిసిన రెండో రోజు 'మహానాడు-2026' క్లస్టర్ సమావేశాలు.

ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్‌లోనూ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీ కిమిడి కళావెంకటరావు.

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజన్,యువనేత, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నారా లోకేష్ నాయకత్వంలో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపు.

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు, నాయకులు నిరంతరం ప్రజల్లో ఉంటూ క్రియాశీలక పాత్ర పోషించాలని దిశానిర్దేశం.

చీపురుపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న మహానాడు-2026 రెండో రోజు కార్యక్రమాలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. మెరకముడిదాం మండలంలోని క్లస్టర్ 1 మరియు 2, మరియు గుర్ల మండలంలోని క్లస్టర్ 8, 9 మరియు 10 పరిధిలో మాజీ మంత్రి వర్యులు, చీపురుపల్లి శాసనసభ్యులు శ్రీ కిమిడి కళావెంకటరావు గారు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు (అన్న ఎన్టీఆర్) గారి 103వ జయంతిని పురస్కరించుకుని, పర్యటించిన ప్రతి క్లస్టర్‌లోనూ ఎన్టీఆర్ గారి చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీ కిమిడి కళావెంకటరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ గారి ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన బాటలో పార్టీని ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు.

రెండవ రోజు మహానాడు సభల్లో భాగంగా క్లస్టర్ల వారీగా పార్టీ కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజన్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వంలో పార్టీని మరింత సమర్థవంతంగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కార్యకర్తలు చురుగ్గా వ్యవహరించాలని, ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు చేరేలా నిరంతరం అందుబాటులో ఉండాలని శ్రీ కళావెంకటరావు సూచించారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ బాధ్యులు, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కేంద్రానికి చేరిన పాఠ్య పుస్తకాలు.



**కొయ్యూరు,పెన్ పవర్ మే 28:** మండలానికి తొలి విడతగా 2026-27 విద్యా సంవత్సరానికి గాను 31,811 పాఠ్య, నోట్ పుస్తకాలు చేరినట్టు కొయ్యూరు మండల విద్యా శాఖ అధికారి సింహాచలం , సి ఆర్ టి పరమేశ్ లు తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా తెలియజేశారు. పాఠ్యాంశాలకు చెందిన 11 రకాల బుక్స్ తో పాటు నోట్ పుస్తకాలు చేరినట్టు తెలిపారు.వీటిలో ఎన్ టి బుక్స్ -31,811 నోట్ బుక్స్ అన్ రూల్డ్ 19,714 , కాగా సింగల్ రూల్డ్ బుక్స్ 18,615 బ్రాడ్ రూల్డ్ బుక్స్ 4642, గ్రాఫ్ రూల్డ్ బుక్స్ గా 2866 పుస్తకాలు ఇప్పటి వరకు మండలానికి చేరినట్టు ఏం ఈ ఓ సింహాచలం, సి ఆర్ టి పరమేశ్ లు తెలిపారు. పాఠశాలల పునః ప్రారంభం నాటికి మండలంలో అన్ని ఆశ్రమ, ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు ఆయా ప్రధానోపాధ్యాయలతో సంబంధించన పుస్తకాలను పంపిణీ చేయనున్నట్టు ఎం ఈ ఓ సింహాచలం ప్రకటన తెలిపారు.

# తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ స్ఫూర్తిదాయకం



- గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందే ఎన్టీఆర్
- టీడీపీ మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య.
- టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 28.**ముంచంగిపుట్టు మండల కేంద్రంలో మహానాడు ఎన్టీఆర్ జయంతి కార్యక్రమం టీడీపీ మండల కార్యదర్శి కొంతేరి జగ్రాయ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో గిరిజన ప్రాంతం అభివృద్ధిలో పరుగులు పెడుతునయ్యాన్నారు. టీడీపీ మండల అధ్యక్షురాలుగా అనేక అభివృధి పనులో భాగస్వామ్యం అవ్వటం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. తదనంతరం టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి మాట్లాడుతూ.. ఎన్టీ రామారావు తెలుగు ప్రజలకు రాజకీయ చైతన్యం కోసం తెలుగు ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. రాష్ట్ర ప్రజల కోసమే కాకుండా ఆదివాసుల కోసం 275 జీవో తీసుకువచ్చి గిరిజన నిరుద్యోగుల యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే అని, ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డ ఇవ్వాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఏర్పడిందనీ అన్నారు. టిడిపి హయాంలోనే రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందిందని, జీవో నెంబర్ 3 తీసుకువచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు అని, జీవో నెంబర్ 3 ద్వారా గిరిజన ప్రాంతంలో గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో జీవో నెంబర్ 3 తీసుకువచ్చారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జీవో నెంబర్ 3 రద్దు అయిందని, కనీసం వైసిపి ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వెయ్యలేదని, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో స్పెషల్ డీఎస్సీ, జనరల్ డీఎస్సీ, మహిళా డీఎస్సీ, ఒంట్రినేడ్ డీఎస్సీ ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అన్నారు. నేడు చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందుతుందని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమంపై ప్రజల్లో విసృతంగా ప్రచారం చెయ్యాలన్నారు. జివో నెంబర్ 3 స్థానంలో గిరిజన ప్రాంతంలో గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవాలని మహానాడు ద్వారా కోరుతున్నామన్నారు. తదనంతరం పలువురు మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం ప్రజలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు మమేకం అయి ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమం ప్రజలలో విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గడ్డంగి రామ్మూర్తి, కిల్లో బలరాం, పాంగి శాస్త్రీబాబు, నీలకంఠం పాత్రో, అడికాటియ తిరుపతి, శంకర్, రామారావు, చిన్ని, శివశంకర్, వందేడ లక్ష్మణ్, జగదీష్, పాత్రుడు, చిన్ని, రామారావు, రత్నమ్మ, సుబ్రహ్మణ్యం, రామదాసు, లొక్కీరం, రాము, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కేరళ మాజీ సీఎం పి. నరాయి విజయన్ పై ఈడి దాడులు అనైతికం.

**సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భోనంగి చిన్నయ్య పడాల్.**



**చింతపల్లి పెన్ పవర్ మే 28.** కేరళ మాజీ సీఎం పి. నరాయి విజయన్ పై ఈడి దాడులు అనైతికం అని, ఎర్రజెండాను చూసి ప్రధాని మోదీ భయపడుతున్నారని సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. మండల కేంద్రంలోని డిగ్రీ కాలేజీ మెయిన్ రోడ్ లో కేరళ మాజీ ముఖ్యమంత్రి ప్రధాన ప్రతిపక్ష నేత సిపిఎం కేంద్రం పొలిట్ బ్యూరో సభ్యులు వినరాయి విజయంపై ఈడి దాడులను నిరసిస్తూ పార్టీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ దేశంలోని ప్రజల గొంతుక సిపిఎం పార్టీ ప్రధాన ప్రతిపక్షం అన్నారు. కేంద్రంలో స్వతంత్ర సంస్థలు గా నడపబడుతున్న ఈ డి, సిబిఐ, ఏసీబీ, ఎన్ ఐ వంటి సంస్థలను కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం తన సొంత జేబు సంస్థలుగా మార్చేశారని ఆరోపించారు. దేశంలోని మచ్చలేని ముఖ్యమంత్రిగా కేరళ రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా పనిచేసిన అనుభవంతులుగా 63 లక్షల మంది ని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చిన మహోన్నతమైనటువంటి ముఖ్యమంత్రిగా పేరి ప్రసిద్ధలు సంపాదించుకున్న విజయం ఇంటిపై సుమారు ఐదు గంటల వరకు ఈడీ దాడులు చేసిందని అన్నారు. దాడుల్లో భాగంగా కనీసం ఒక్క కేసు కూడా పెట్టలేక ఏ ఆధారం దొరకక కేంద్ర బలగాలు ఈడి వెనుక తిరిగిపోయాయని అన్నారు. ప్రభుత్వం మారగాని ప్రధాన ప్రతిపక్ష నేత పది సంవత్సరాలు పనిచేసిన ముఖ్యమంత్రి అని చూడకుండా బిజెపి దాడులు చేయించిందని ఆయన తీయబడ్డారు. ఎర్రజెండాను చూసి నరేంద్ర మోడీ భయపడుతున్నాడని అందుకే ఈడి దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారం ఓట్లు సీట్లు ముఖ్యం కాదని ప్రజల గొంతుక దేశంలో ప్రధాన ప్రతిపక్షం ఎర్రజెండా దేనని అన్నారు. కేరళ లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వన యూ డి ఎఫ్ అధికారంలో ఉందని ఇండియా బ్లాక్ లో ఎర్రజెండా పార్టీలో ఉన్నాయన్న విషయాన్ని కేరళ కాంగ్రెస్ పార్టీ మర్చిపోయి నరేంద్ర మోడీ ఈడీ దాడులు చేస్తుంటే కనీసం కేరళ ముఖ్యమంత్రి నోరు మెదపడం లేదని బిజెపితో కాంగ్రెస్ కూడా కుమ్మక్కయిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈడీ దాడులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎలా అంగీకరించిందని ఆయన ప్రశ్నించారు. ఈ దాడులకు నిరసనగా ఢిల్లీ కేంద్రంగా సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎం ఏ బేబీ నాయకత్వంలో నిరసన తెలియజేస్తున్న వారి పైన కూడా కేసులు పెట్టడం జరిగిందని ఆ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు సాగిన చిరంజీవి మజ్జి రాంబాబు తాంగుల ఆనంద్ తదితరులు హాజరయ్యారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి**


**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 28 :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రము ఖ సినీనటుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు విశాఖపట్నం కలెక్టరేట్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురువా రం ఉదయం కలెక్టరేట్ మీటింగు ఆయన చిత్ర పటానికి జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆమెతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు, టూరిజం అధికారిణి మాధవి, డీఆ ర్డీఏ పీడీ లక్ష్మీపతి ఇతర అధికారులు నివాళ్ల ర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సేవ, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎన్టీఆర్ చేసిన కృషిని స్మరించుకు న్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొం దించడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నా రు. ఎన్టీఆర్ ప్రజా జీవితంలో చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని అన్నారు. కార్యక్రమంలో వివి ధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్లోని పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## నౌపడ లో వైభవంగా ముగిసిన మహానాడు



**టెక్కలి, పెన్ పవర్ మే 28 :** టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాలి మండలం లోని బోరుభద్ర, నౌపడ క్లస్టర్ల పరిధిలో డిజిటల్ విధానంలో నిర్వహించిన మహానాడు రెండో రోజు గురువారం పసుపు సైన్యం సందడితో వైభవంగా ముగిసింది. నౌపడ లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగ్గ శాంతి స్వరూప రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహానాడు రెండో రోజు ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం డిజిటల్ స్క్రీన్ లపై నేతల ప్రసంగాలను టిడిపి శ్రేణులు ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే కింజరాపు అచ్చన్న నాయుడు ల ప్రసంగాలు ఆసక్తిగా విన్నారు. కార్యక్రమం మధ్య మధ్యలో మహానాడుకు హాజరైన కార్యకర్తలకు మజ్జిగ ప్యాకెట్లు వాటర్ ప్యాకెట్లు సరఫరా చేశారు. రెండో రోజు మహానాడుకి మహిళలతోపాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రాడంతో చాలామంది నిలబడాల్సి వచ్చింది. అప్పటికప్పుడు వారందరికీ కుర్చీలు వేశారు. మధ్యాహ్నం టిడిపి శ్రేణులకి సంతృప్తికరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. రెండో రోజు మహానాడు కార్యక్రమంలో సుగ్గ శాంతి స్వరూప్ రెడ్డి, జీరు భీమారావు, కర్రి విష్ణుమూర్తి, అట్టాడ రాంప్రసాద్, సూరాడ దాసురాజు, వాడరేవు కృష్ణారావు, పుక్కల్ల శ్రీనివాసరావు, సూరాడ ధనరాజు, కర్రి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్: కమిషనర్ తేజ్ భరత్



**విశాల దక్షిణం, పెన్ పవర్, మే 28 :**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించ నున్న నేపథ్యంలో వి.ఎం.ఆర్డి.ఏ సమావేశ మంది రంలో ఆ మహానేతకు ఘన నివాళులు అర్పిం చారు.ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్, × ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపం చానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు భాష ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చేయడంలో ఆయన పాత్ర అపారమని పేర్కొన్నారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించి న నేతగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. పేదల కోసం కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి సామాన్య ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నా రు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడం, సంక్షేమ పథకాలను మహిళల పేరుమీద అందించే విధానాన్ని ప్రవేశపెట్టడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు.

అదేవిధంగా రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సంకల్పించిన తొలి నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీకృష్ణ, అదనపు కార్యదర్శి రిషి బాబు, ఎస్.ఈ మధుసూదన్ , ముఖ్య గణాంక అధికారి హరి ప్రసాద్ , ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

**బీచ్ రోడ్ నుంచి టీడీపీ జిల్లా కార్యాలయం వరకు నివాళులర్పించిన నేతలు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 29 :**విశాఖపట్నంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను తెలు గుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించా రు. ముందుగా బీచ్ రోడ్‌లోని ఎన్టీఆర్ విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్ర మంలో విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట్ పట్టాభిరామ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. విశాఖ ఎం.పీ. భరత్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన తర్వాత సమాజంలో పెద్ద మార్పు ప్రారంభమైందని తెలిపారు. సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన స్వయం సహాయక సంఘాలు మహిళల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును కొన్ని పార్టీలు అడ్డుకున్నప్పటికీ, టీడీపీ మాత్రం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేసిందన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజల గుండె ల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. మారుమూల గ్రామం నుంచి వచ్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నా రని చెప్పారు. సినీ రంగంలో తనదైన ముద్ర వేసుకుని విశ్వవిఖ్యాత నటసార్వభౌమ బిరుదు పొందారని గుర్తుచేశారు. 1982లో టీడీపీని స్థాపించి శతాబ్ద కాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని ఓడించి చరిత్ర సృష్టించారని అన్నారు. "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం ఎన్టీఆర్ గొప్ప సంస్క రణలలో ఒకటని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. లోకేష్ కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారని, హైబ్రిడ్ విధా నంలో మహానాడు విజయవంతంగా జరుగుతోం దని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాల ను ముందుకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు.

టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు చోడే వెంకట్ పట్టాభిరామ్ మాట్లాడుతూ తెలుగువారి గుం డెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక చరిత్ర అని, ఎన్టీఆర్ పాలనలో అనేక సంస్కరణలు అమలయ్యాయని గుర్తు చేశారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశాఖ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, మాజీ వీఎంఆర్‌డీఏ చైర్మన్ అక్రమాని విజయనిర్మల, జిల్లా నాయకులు బైరెడ్డి పోతంరెడ్డి, అనసూరి మధు, నక్క కనకరాజు, ఆళ్ల శ్రీనివాసరావు, ఎర్నాగుల జగదీష్, ఎస్ సతీష్ కుమార్, చెట్టుపల్లి గోపి, కొల్లి చిరంజీవి, ఏడుకొండలు కొల్లి, తాడి వేణుకుమారి, ఉరుకుటి పైడ్రాజు, నడిగట్ల శంకర్రావు, ఉసిరికాయల డిల్లి ఈశ్వరి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో టీడీపీ మహానాడు ఘనంగా నిర్వహణ



**పద్మనాభం,పెన్ పవర్, మే 29 :**పద్మనాభం మండలంలోని జిల్లా పరిషత్ బంగ్లా ఆవరణలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ము ఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవం తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల నుం చి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని మహానాడును ఉత్సాహభరితంగా నిర్వహించారు. సింహాచలం దేవస్థానం డైరెక్టర్ కె. దామోదరావు, మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కె. లీలావతి, కె. నగేష్ కుమార్‌తో పాటు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడుతో టీడీపీ కి మహాబలం

- కలిసి పని చేస్తాం పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం
- 13 వ వార్డు టిడిపిలో జోరు



**విశాఖ తూర్పు,పెన్ పవర్,మే28:,**తూర్పు నియోజకవర్గం 13 వ వార్డ్ లో మహానాడు సందర్భంగా తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్తేజం పుంజుకుంది. ఎన్నడూ లేని విధంగా మహానాడు కార్యక్రమాలు నియోజకవర్గ పరిధిలో క్లస్టర్ వారిగా రెండు రోజుల మహానాడు కార్యక్రమాలు నిర్వహించడం వార్డులో టిడిపి శ్రేణులలో నూతన ఉత్తేజం ఉత్సాహం రేకెత్తించింది. టిడిపి మహానాడు కార్యక్రమంలో నిర్వహిస్తున్న సమయంలో కొంతమంది మహానాడు కార్యక్రమాలకు తరలి వెళ్లేవారు, పొదుపు పేరిట మహానాడు కార్యక్రమాలను కుదించి లైవ్ టెలికాస్ట్ ద్వారా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు వక్తల ప్రసంగాలు కార్యకర్తలలో టిడిపి నాయకత్వంలో బలం చేకూరింది. ఆర్థికంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణకు కొంత మేర ఆర్థిక ఇబ్బందులు నిర్వాహకులు ఎదుర్కొన్నప్పటికీ మహానాడు దిగ్విజయంగా నిర్వహించడం పట్ల నిర్వాహకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

మహానాడు రెండో రోజు దివంగత నేత ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకుని 13వ వార్డు అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు. మాజీ కార్పొరేటర్ కెల్లా సునీతా సత్యనారాయణ. విశాఖ పార్లమెంటరీ కమిటీ అధికార ప్రతినిధి పోత్రకొండ ధర్మారావు. ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతి సందర్భంగా భారీ అన్న సమారాధన

### కార్యక్రమంలో పాల్గొన్న వెలగపూడి ప్రతాపరుద్ర



**విశాఖ తూర్పు,పెన్ పవర్,మే 28:**తూర్పు నియోజకవర్గం 11వ వార్డులో స్వర్గీయ నందమూరి తారక రామారావు. జయంతి సందర్భంగ బాలాజీ నగర్ శ్రీ దుర్గాలమ్మ గుడి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలు వేసి నివాళులర్పించిన 11వ వార్డు టిడిపి శ్రేణులు. అనంతరం గాంధీనగర్ అరవ లక్ష్మీ కళ్యాణం మండపం లో మహానాడు వేదిక క్లస్టర్ వద్ద నిర్వహించిన మహానాడు రెండవ రోజు మహానాడు వేదిక వద్ద చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ అనంతరం మహానాడు కార్యక్రమంను ఆన్ లైన్ లో వర్చువల్ ద్వారా వీక్షించడం పార్టీ జరిగింది, ఓం సాయిరాం క్యాటరింగ్ అధినేత, వార్డు టిడిపి నాయకులు కాకి గంగరాజు ఆధ్వర్యంలో 2000 మంది నిర్వహించారు. కార్యక్రమానికి యువత టిడిపి యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రెండు రోజులుగా నిర్వహిస్తున్న మహానాడు గురువారం ముగిసింది. ప్రతి సంవత్సరం టిడిపి నిర్వహించే మహానాడు కార్యక్రమం వివిధ ప్రాంతాలలో నిర్వహించేవారు ఇప్పుడు నియోజకవర్గ పరిధిలో వార్డులు వారీగా క్లస్టర్ పరిధిలో కార్యక్రమాలు నిర్వహించడం పార్టీ నాయకులకు వింత అనుభూతినిచ్చిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 11వ వార్డు అధ్యక్షులు రాజారావు, ,10 వ వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్,10వ వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, వేమల వెంకట్రావుకృష్ణంరాజు, రేఖా జ్యోతి, కొండమ్మ, మహిళా అధ్యక్షురాలు రమణి, సిహెచ్. ఆదినారాయణ రాజు, లింగం సత్యనారాయణ, నాయుడు, బర్రి సూర్యనారాయణ, కడుపుట్ల చిన్నారావు,బోయి శ్రీను, రంగాల మంగరాజు, ప్రకాష్ నాయుడు, కిషోర్, పిట్ట అప్పారావు,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి ఎన్టీఆర్...



- పింఛన్ విధానాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టింది స్వర్గీయ నందమూరి తారక రామారావు.....
- నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల రాజేష్...

**నాతవరం,పెన్ పవర్ (మే 28):**తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్, స్పీకర్ తనయుడు చింతకాయల రాజేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన నాతవరంలో గల సింగంపల్లి ఫంక్షన్ హాల్ లో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో రోజు మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ పింఛన్ పథకాన్ని మొట్టమొదట 30 రూపాయలు ప్రవేశపెట్టిన ఘనత నందమూరి తారక రామారావుదేనని గుర్తు చేశారు. నాడు 30 రూపాయలు ఉన్న పెన్షన్ నేడు నాలుగువేల రూపాయలు అందుకుంటున్నామని గుర్తు చేశారు. అలాగే బడుగు,బలహీన వర్గాలకు ఎన్నో సేవలు అందించి పేదవారి హృదయాల్లో ఎన్టీఆర్ సుస్థిర స్థానం సంపాదించారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ చనిపోయి 30 ఏళ్లు అవుతున్న,నేటికీ తెలుగు ప్రజలు ఆయన సేవలను మర్చిపోలేదని అన్నారు. ఎన్టీఆర్ కు మహిళలంటే ఎంతో అభిమానం అని అందుకే మహిళలకు ఆస్తులో సమానహక్కు,అలాగే మహిళల పేరు మీద పద్మావతి యూనివర్సిటీ పెట్టింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. నేడు ఎన్నో పార్టీలు నేటికీ ఎన్టీఆర్ పథకాలను మార్చి కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. అలాగే రానున్న రెండు నెలల్లో స్థానిక ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని,టిడిపి కార్యకర్తలు,నాయకులు కలిసికట్టుగా పనిచేసి టిడిపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని, ఎప్పుడూ వారికి అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని మెయిన్ రోడ్ లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు,నేతల విజయ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం,సింగంపల్లి సన్యాసి దేవుడు,అంకం రెడ్డి నాన బాబు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంగ్రు మరిడియ్య, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, నాతవరం గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు,మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు,పారుపల్లి దాసు,ఇటంశెట్టి సీతారాం,శెట్టి లోవ, శెట్టి గోపి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడు లో వైసీపీ విరుచుకుపడిన ఎంపీ భరత్

### స్వర్ణాంధ్రప్రదేశ్ తీ సుకువెళ్లడమే చంద్రబాబు లక్ష్యం : పట్టాభి



**గాజువాక :పెన్ పవర్ ,మే 28**

రాష్ట్ర రాజకీయాల నుంచి గొడ్డలి పార్టీని బహిష్కరించాలి గాజువాక నియోజకవర్గం క్లస్టర్ 7 మహానాడులో ప్రజలకు విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం వి శ్రీ భరత్ పిలుపునిచ్చారు . తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి వెలిగెత్తిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు . 5 ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి విధ్వంసాలకు బలి అయినా నవ్యాంధ్రప్రదేశ్ని స్వర్ణాంధ్రప్రదేశ్ సుకువెళ్లడమే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వ లక్ష్యం విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పట్టాభి అన్నారు . విశాఖ పార్లమెంట్ సభ్యుడు శ్రీ భరత్ ఎంపీ , తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పట్టాభి గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ 7 పరిధి 73 వార్డు 71 వ వార్డు 72వ మరియు 78 వ వార్డు ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్ బలుగ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో వారిద్దరూ పాల్గొని ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని తిలకించారు. అనంతరము కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ అసాధ్యాన్ని సాధ్యం పరిచే తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఉందని అన్నారు నరేంద్ర మోడీ సహకారంతో పవన్ కళ్యాణ్ చేయూతతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు పగలనక రాత్రి అనక కష్టపడుతూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. రాజకీయాలను కలుషితం చేసిన జగన్మోహన్ రెడ్డికి జ్ఞానోదయం కలగాలని భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలు రాజకీయ పార్టీని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. గాజువాక నియోజకవర్గం పర్యవేక్షణలో జరిగిన ఈ మహానాడు కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు పల్లా శ్రీనివాసరావు. రాజాన రామారావు 73వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింధూర ఆనంద్ 72వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు, 71 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాయుడు, 78 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, 78వ డించార్జ్ కోగంటి దీప్తి. 73వ ప్రధాన కార్యదర్శి నంబారు పెద్దదేవుడు 72 వార్డు ప్రధాన కార్యదర్శి కన్నారావు. వాణిజ్యబాగ అధ్యక్షుడు సందీప్ మురళి. పప్పు శంకర్రావు. సీనియర్ టిడిపి నాయకులు నాయకుడు పప్పు రాజారావు. రాష్ట్ర డైరెక్టర్లు విల్లా రామ్మోహన్ కుమార్. తమ్మిన విజయకుమార్. కనకమాలక్ష్మి ట్రస్ట్ బోర్డు నెంబరు సాలాపు రామారావు. 73 వార్డ్ ఉపాధ్యక్షులు కురందాసు కృష్ణ. అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని రెండు రోజులు పాటు జరిగిన మహానాడుని దిగ్విజయం చేశారు .

## రాజ్యాంగ పరిరక్షణ కోసం లీగల్ సెల్ మరింత బలోపేతం కావాలి కె.కె. రాజు



**విశాఖ, పెన్ పవర్, మే 29. :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమా వేశం సీతమ్మధారలో ఘనంగా నిర్వహించారు. జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు బాజీ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆలోచనలు, ఆశయాలతో ప్రతి కార్యకర్త ముం దుకు సాగాలని పిలుపునిచ్చారు. జగన్‌మోహ న్ రెడ్డి ప్రజల సంక్షేమం, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కట్టుబడి పనిచేసే నాయకుడని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో పెట్టేందుకు జగన్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి కార్య కర్త రాజకీయంగా ఎదగాలనే లక్ష్యంతో పని చేయాలని, కార్పొరేటర్, సర్పంచ్, ఎమ్మెల్యే, ఎంపీ వంటి పదవులను సాధించాలనే ఆశయం ఉండాలని సూచించారు. అయితే పార్టీ అభివృ ద్ధి కోసం ఆరోగ్యకరమైన పోటీ అవసరమని, కష్టపడే వారిని వెనక్కి లాగే పరిస్థితులు ఉండ కూడదన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ ద్వారా పార్టీ కోసం నిజంగా పనిచేస్తున్న వారిని అధి ష్టానం గుర్తిస్తోందని, కష్టపడే కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు ప్రమాదంలో ఉన్నాయని, ప్రజల హక్కుల గురించి ప్రశ్నిస్తే కేసులు పెడుతు న్నారని, సమస్యలు చెప్పిన వారిపై అక్రమ అరె స్టులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమని, లీగల్ సెల్ మరింత చైతన్యవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గతంలో సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన నాయకులపై కూడా అక్రమ కేసులు పెట్టారని గుర్తుచేశారు. సోషల్ మీడియా కార్యకర్తలపై కూడా అన్యాయంగా కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు.

జగన్‌మోహన్ రెడ్డికి లీగల్ సెల్‌పై ఎంతో నమ్మ కం ఉందని, ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పా రు. 2029లో జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్య మంత్రి అవుతారనే నమ్మకం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో గాజువాక నియోజకవర్గ సమ న్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారా వు, మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ తో పాటు లీగల్ సెల్ రాష్ట్ర, జిల్లా, నియోజ కవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,మే 28**


పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం క్లస్టర్ 2 ఆధ్వర్యంలో రాసాలమ్మ కాలనీలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం రెండవ రోజున ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతిని పురస్కరించుకొని కూర్మన్నపాలెం కూడలి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి 86వ వార్డు తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ,కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాసాలమ్మ కాలనీ వద్ద ఉన్న మహానాడు ప్రాంగణంలో అన్న ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. మొత్తం ఇంటికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి భారత్ హాజరైయ్యారు ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఈరోజు దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను సిద్ధాంతాలను అభిమానులుగా ప్రతీ ఒక్కరు కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చౌడే పట్టాభిరామ్, నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, క్లస్టర్ ఇన్చార్జిలు వేగుంట శ్రీనివాస్, గొలగాని సన్యాసిరావు 86వ వార్డు అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ, క్లస్టర్ 2 నాయకులు జగదీష్, సుబ్బయ్య,గణపతి,రమేష్, వెంకటేష్,గోవింద్ ప్రధాన్,నాగార్జున,అప్పలస్వామి, లక్ష్మణరావు, సింహాద్రి, లోవరాజు, రమణారావు,వెంకట్రావు,మడిశ రమణ, కోన వెంకట్రావు, గంగరాజు,కుంచారావు, అశోక్, అప్పారావు, అప్పలరాజు, బుజ్జమ్మ, రాధా, సత్య,పావని, సుబ్బలక్ష్మి,బేబి కుమారి, తదితరులు పాల్గొన్నారు

# మహానాడు లో ఉత్సహంగా పాలుగొన్న తెలుగు తమ్ముళ్లు





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,మే 28** విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా 85, 79వ వార్డుల్లో ఉన్న మినీ జగదాంబ ఎన్టీఆర్ విగ్రహమునకు, శివాలయం దగ్గర హైవే పక్కన ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి , అగనంపూడి పాత ఊరులో లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, పైలాన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. పారిశుద్ధ కార్మికులకు వస్త్రాలను అందజేయడం జరిగింది.తదనంతరం క్లస్టర్ వారీగా ఏర్పాటు చేసిన 85, 79 వ వార్డు హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా మహానాడు ను వీక్షిస్తూ సాంస్కృతిక నిత్య కార్యక్రమాలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లస్టర్ -1 పరిశీలికలు కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కరణం సత్యారావు , మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ , క్లస్టర్ -1 ఇన్చార్జ్ కర్రి అప్పలరాజు, 79 వ వార్డు అధ్యక్షుడు కరణం జగదీష్, నెల్లి శ్రీనివాసరావు,డొక్కా రమేష్ , గంతకోరు అప్పారావు, బలిరెడ్డి సత్యనారాయణ , కొర్రాయి నాగార్జున , కో క్లస్టర్ గల్లా రుద్ర కుమార్, విందుల రాజు, గొల్లవిల్లి నూకరాజు కమాండో, గజ్జల నూకరాజు,మాడిస వెంకట్రావు, దంతలూరి సుబ్బరాజు, గల్ల రాజు, కడవల రమణ,ఏలూరి రాజేష్ ,మెల్లి కోటి, ఈగల పోలినాయుడు, ఏదూరి గౌరీ,అండి బోయిన మంగరాజు, చందు రమేష్, శివరామకృష్ణ ,గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని, ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, 85వ వార్డు మహిళ అధ్యక్షురాలు గీత అన్నపూర్ణ, 79 వ వార్డు మహిళ అధ్యక్షురాలు గల్లా హనిత, శిరీష , పద్మ,హైమా, స్వాతి, భవాని,సుధ , భాను,అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ కు ఘన నివాళ్ళి అర్పించిన టిడిపి శ్రేణులు



**గాజువాక :పెన్ పవర్ ,మే 28** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అన్న నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనువాసరావు ఆదేశాలు మేరకు గాజువాక నియోజకవర్గ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనువాసరావు సమన్వయం తో 73 వార్డు పరిధి అన్న క్యాంటీన్ వద్ద ఉన్న అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయుకులు నమ్మి సింహాద్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముఖ్య అథితులుగా వార్డు అధ్యక్షులు సింగూరు అనంత్ రాష్ట్ర మినిమమ్ వేజ్ బోర్డు డైరెక్టర్ విల్లా రామ్మోహన్ కుమార్ పాల్గొని నివాళలు అర్పించారు ఈ కార్యక్రమం లో వార్డు ప్రధానకార్యదర్శి నంబారు పెద్ద దేముడు వార్డు నాయుకులు పరిటాల శ్రీను నంబరు చిన్న దేముడు డి వి అప్పారావు వియ్యపు చంద్ర రావు గుంటుపల్లి ప్రసాద్ ఎస్ రవికుమార్ పల్లా రమేష్ కర్రి ప్రకాష్ చెల్లిబోయిన రవీంద్ర సీనియర్ నాయుకులు గుంజా చింతయ్య కిషోర్ పల్లా సందీప్ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుక లు..




**కూర్మన్నపాలెం:పెన్ పవర్ ,మే 28 :** జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడులో భాగంగా రెండవ రోజు ఎన్టీఆర్ జయంతి వేడుకలు కణితి సిడబ్ల్యుసి సెంటర్లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు., ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఆశయాలు ప్రతి తెలుగువాడు మనసులో చిరస్థాయిగా ఉండిపోతాయని వక్తలు వాపోయారు ఈ కార్యక్రమంలో డివి అప్పారావు, బెల్లంకొండ రాజన్ రాజు,మాటూరి రాము, కర్రి కృష్ణ,గోకాడ భాస్కర్, సంద్రాన రాజేష్, అప్పలరాజు చక్రవర్తి, బోండా పైడిరాజు, సూరిబాబు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అనుమానాస్పద మృతి

**జి.మాడుగుల.పెన్ పవర్.అల్లూరి సీతారామరాజు జిల్లా మే (28)** మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో రొబ్బ లావణ్య (21) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఇంట్లో ఉరివేసుకున్న స్థితిలో ఆమెను కుటుంబ సభ్యులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలికి మూడేళ్ల కుమార్తె, ఎనిమిది నెలల బాబు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిరాం పడాల్ తెలిపారు.

## గిరిజన హక్కులపై శక్తివంతమైన సందేశం

- ముంచంగిపుట్టు ఎంపీడీవో కార్యాలయంలో గిరిజనుల సమన్వయ సభ.
- యువత అంబేద్కర్ పుస్తకాలు చదివే నా ఆశయాలు కొరకు పని చేయాలి.
- హక్కుల కోసం పోరాడని పదవులు విలువ లేనిది.
- జాతీయ ఆదివాసి సమన్వయ కమిటీ కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 28.** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గిరిజనుల సమన్వయ సభ గురువారం ఘనంగా జరిగాయి. ఈ సభకు మాజీ ఎమ్మెల్యే, జాతీయ ఆదివాసి సమన్వయ కమిటీ కన్వీనర్ రాజారావు మాస్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారావు మాస్టర్ మాట్లాడుతూ.. గిరిజన హక్కులపై శక్తివంతమైన సందేశాన్ని అందించారు. గిరిజన నాయకుల్లో చాలామంది 1/70 చట్టం గురించి ప్రశ్నించడం లేదనీ, ఎందుకంటే ప్రశ్నిస్తే పార్టీ టికెట్ ఉండదని, పదవి ఉండదు అనే భయం వారిలో ఉందన్నారు. కానీ మన హక్కుల కోసం పోరాడని పదవులకు విలువ ఏముంది?" అని రాజారావు మాస్టర్ స్పష్టం చేశారు. గ్రామసభ తీర్మానమే మన అసలు బలం అని ఆయన చెప్పారు. పేసా చట్టం మన గిరిజనుల చేతిలో ఉన్న గొప్ప ఆయుధమని గుర్తుచేశారు. గ్రామసభ తీసుకునే నిర్ణయాలను ప్రభుత్వం గౌరవించాల్సిందే అని అన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం కూడా 1917లోనే ఆదివాసుల భూమి, అరణ్య హక్కులు ఆదివాసులకే చెందాలని గుర్తించిందని, కానీ నేటి ప్రభుత్వాలు మాత్రం మనల్ని అడవుల నుంచి తరిమేయాలనే ఆలోచనతో ముందుకు వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "రాముడు వనవాసం అడవుల్లోనే చేశాడని, పాండవులు కూడా అడవుల్లోనే జీవించారన్నారు. అలాంటి అడవులు, అలాంటి భూములు ఈరోజు మన చేతుల నుంచి పోతున్నాయని, మన హక్కులు ఒక్కొక్కటిగా లాక్కుంటున్నారని ఆయన అన్నారు. జీవో నంబర్ 3 పోయిందని, నిరుద్యోగం పెరిగిందని, మన జీవనాధారాలు దెబ్బతింటున్నాయన్నారు. ఇప్పుడు మన గళం రాష్ట్ర స్థాయిలో కాదు, కేంద్ర స్థాయిలో వినిపించే సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన బోధించు – సమీకరించు – పోరాడు
అనే మార్గంలోనే మనం ముందుకు సాగాలని సూచించారు. కొమరం భీమ్ వంటి గొప్ప గిరిజన నాయకులు మనకు పోరాట స్ఫూర్తి ఇచ్చారని, ప్రతి గిరిజనుడు ఉద్యమంలో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యమం అంటే కేవలం సమయం ఇవ్వడం కాదనీ, ఆర్థిక సహాయం కూడా చేయాలన్నారు. ఏజెన్సీ 11 మండలాల గిరిజన సోదరులందరం కలిసి ప్రతి నెలా ఒక్క రూపాయి అయినా ఉద్యమానికి అందిస్తే, అది పెద్ద శక్తిగా మారుతుందన్నారు. ఒక్క రూపాయి చిన్నది కాదు, అది మన ఐక్యతకు గుర్తు, మన బాధ్యతకు నిదర్శనం, మన భవిష్యత్తుకు పెట్టుబడి అన్నారు. మనకున్న గొప్ప బలం ఐక్యత ఒక్కటే అనీ,
ఆ ఐక్యతతోనే మన హక్కులను కాపాడుకుందామని, మన అరణ్యాలను, భూములను, భవిష్యత్తును రక్షించు కుందామన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర స్థాయిలో వినిపించిన గిరిజన గర్జనను ఇప్పుడు కేంద్రం దాకా వినిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు సభలో పాల్గొని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క చరిత్రను తెలియజేసే పుస్తకాలను అందజేశారు. యువత చదివి చైతన్యం పొందాలని, అంబేద్కర్ ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన సమితి ముంచంగిపుట్టు సభ్యులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా అరిలోవలో పోలీసు బందోబస్తు

**ముస్లిం సోదరులు బక్రీద్ నిర్వహిస్తున్న సమయంలో అల్లర్లు జరుగకుండా పోలీస్ పికెట్స్**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, మే 28:** ముస్లిం సోదరులు బక్రీద్ నిర్వహిస్తున్న సమయంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ముందస్తు జాగ్రత్తలతో ఆరిలోవ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ మల్లేశ్వరరావు. ఆధ్వర్యంలో గురువారం ఆరిలోవ ముస్తఫా కాలనీ పరిసర ప్రాంతాలలో ప్రత్యేక పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.పోలీసులు ఉదయం నుండి పరిసర ప్రాంతాలలో గుంపులు వారీగా బందోబస్తు నిర్వహించి ఎటువంటి అల్లర్లు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు. వీటికి ప్రధాన కారణం ఈ ప్రాంతంలో సుమారు ప దికి పైగా గోమాంస విక్రయ దుకాణాలు ఉన్నందున, గోవద జరిగే అవకాశం ఉన్నదన్న ఉద్దేశం ఈ సందర్భంగా జరిగే అల్లర్లను కట్టడి చేసేందుకు పోలీసు యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఇది సున్నిత సమస్య కాబట్టి ఇదే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. బుధవారమే సంబంధిత వ్యక్తులను సమావేశపరిచి బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని ముందుగానే వారిని హెచ్చరించారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కృష్ణ, రాజేశ్వరి.పలువురు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.
గోవాలో చేయవద్దని గోవిందు నిషేధం గురించి వివరించారు నిషేధాన్ని ఈ సందర్భంగా ఎటువంటిఉన్నదన్న ఉద్దేశంతో దాని ద్వారా జరిగే

## భవిష్యత్ వైసీపీదే...

- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వాసుపల్లి
- 30న బీఎల్ఏలకు ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 29 :** విశాఖపట్నం: రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభు త్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొ న్నారు. శుక్రవారం ఆసీలిమెట్ట పార్టీ కార్యాల యంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమా వేశంలో ఆయన మాట్లాడారు.మే 30న జగదాం బ జంక్షన్‌లోని రమేష్ కన్వెన్షన్ సెంటర్‌లో బూ త్ లెవల్ ఏజెంట్లు బీఎల్ఏలు కోసం నిర్వహించే ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆ ర్) కార్యక్రమం ద్వారా ఓటర్ జాబితాలో సమగ్రతను నిర్ధారించేందుకు ఎన్నికల సంఘం ఇంటింటి తనిఖీలు చేపడుతుందని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితా లో నమోదు చేయించడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, పార్టీ కోసం కృషి చేసే వారికి సరైన గుర్తింపు ఉంటుందని తెలిపారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. ప్రస్తుతం ప్రజలు నిజాలను గ్రహిస్తున్నారని, కూటమిని గెలిపించి పొరపాటు చేశామని భావిస్తున్నట్లు తెలిపారు.
వచ్చే ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేట ర్లు కోడిగుడ్లల శ్రీధర్, తోట పద్మావతి, బిపిన్ జైన్, పీతల వాసు, దశమంతుల మాణిక్యాల రావు, దొడ్డి బాపు ఆనంద్, పిన్నింట్ల రాజారెడ్డి, ముత్తాబత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని చేరేందుకు దగ్గర మార్గం ఉండదు.

ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ శశాంక్ కుష్వాహ



**టెక్కలి, పెన్ పవర్ మే 28 :** యువతరం, విద్యార్థులు తమ గమ్యాన్ని చేరుకొని లక్ష్యాన్ని సాధించేందుకు దగ్గర మార్గాలు ఉండవని, కృషి,అంకిత భావం, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగడం ఒక్కటే మార్గమని ఎన్.సి సి 14వ ఆంధ్ర బెటాలియన్ శ్రీకాకుళం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ శశాంక్ కుష్వా హ్ అన్నారు. సంత బొమ్మాలి మండలం నౌపడ ఆర్ఎస్ దరి ప్రణవి డిగ్రీ కళాశాల ఆవరణంలో అత్యాధునిక వసతు లతో నిర్మించిన ఎన్.సి.సి సబ్ యూనిట్ నూతన కార్యాలయ భవనాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎన్.సి.సి కేడేట్లు ను ఉద్దేశించి ప్రసంగించారు. దేశభక్తి, క్రమశిక్షణ అలవడేందుకు యువతరం ఎన్.సి.సి లో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రణవి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఎన్.సి.సి సబ్ యూనిట్ కార్యాలయాన్ని అత్యాఆధునికంగా నిర్మించారని యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కళాశాలలో ఉన్న ఈ సదుపాయాన్ని డిగ్రీ చదివే పరిసర ప్రాంతాల విద్యార్థులు వినియోగించుకోవాలని శశాంక్ కుష్వాహ్ కోరారు. ఎన్.సి.సి 14 ఆంధ్ర బెటాలియన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రదీప్ కే మీనన్, సుబేదార్ మేజర్ బల్వంత్ సింగ్, పేడాద విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రామారావు, సిటిఓ కే.రుక్మంగధరరావు, ఈ.ఎస్.ఎమ్. బి.మల్లేశ్వరరావు, పీ.బి.దేవి బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వి.భోగస్వామి, అధ్యాపకులు నర్తు కృష్ణారావు, హేమారావు, జి.కుమారి, ఎస్.రాజా, ఎం.అప్పన్న, హెచ్.స్రవంతి, నీలిమ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ముగిసిన వర్చువల్ మహానాడు



**జి.మాడుగుల పెన్ పవర్ జూలై (28)** గ్రామంలో 2026 మహానాడు వర్చువల్ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వర్గీయ తెలుగుదేశం పార్టీ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, పద్మశ్రీ,డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతిని పార్టీ శ్రేణులు అందరూ ఘనంగా నివాళులర్పించారు.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య నాయకులైన మండల పరిషత్ అధ్యక్షులు లొంబోరి అప్పలరాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమెల చిట్టిబాబు అలాగే ముఖ్య నాయకులు ఎస్టీ రామారావు గురించి కార్యకర్తలకు వివరించడం జరిగింది.తదనంతరం మహానాడు వర్చువల్ కార్యక్రమంలోని అంశాలను స్క్రీన్ ద్వారా పార్టీ శ్రేణులు అందరూ తిలకించి,అందరి సమ్మతితో కొన్ని ముఖ్యమైన తీర్మానాలను చేయడం జరిగింది . ఇందులో 1.మండలంలో గల పార్టీ కి కష్టపడే సీనియర్, జూనియర్ కార్యకర్తల కష్టసుఖాల్లో పార్టీ గుర్తించాలని తీర్మానించారు 2.గిరిజన ప్రాంతంలో గిరిజనులకు గుండె వంటి జీవో నెంబర్ 3ను పునరుద్ధరించి నిరుద్యోగ సమస్యను రూపుమాపాలని తీర్మానించటమైనది. 3.ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉన్న ప్రస్తుత అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్ ఒకటి లోనే కొనసాగించాలని తీర్మానం చేయడమైనది.4. జి. మాడుగుల మండలంలో మూడు జూనియర్ కాలేజ్ ల నుండి ప్రతి సంవత్సరం సుమారు 900 మంది విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసుకుని బయటకు వచ్చి డిగ్రీ ప్రవేశాల కోసం పాడేరు, అరకు, చింతపల్లి లో గల డిగ్రీ కాలేజీల్లో సీట్లు దొరకక మధ్యలోనే చదువును చాలామంది విద్యార్థులు ఆపేస్తున్నారని దాన్ని నివారించి నిమిత్తం జి.మాడుగులలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగింది. 5 మండలంలో గ్రామాలు సుదూర ప్రాంతాల్లో ఉండడం వలన మద్దిగరువు ఏరియా ప్రాంతంలో వైద్య సదుపాయాలు లేక చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నందున మద్దిగరువు గ్రామంలో జూఎజ ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడమైనది . 6. పార్టీ కార్యకర్తలకు సాధారణ మరణాలను సంభవించిన కూడా రెండు లక్షల రూపాయలు బీమా వచ్చేటట్లు చేయాలని తీర్మానించడం అయినది.7. మండలంలో సిసి రాంపులు, రోడ్లు, చెక్ డాములు, మంచినీరు పూర్తిస్థాయిలో మంజూరు చేయాలని తీర్మానించడం అయినది.8. జి. మాడుగుల నుండి విశాఖపట్నం వరకు ఆర్టీసీ బస్సును తిరిగి పునరుద్ధరించాలని తీర్మానించడం అయినది.2007.2008.2009 సంవత్సరంలో ఇల్లు ఇచ్చిన లబ్ధిదారులను తిరిగి వాళ్లలో అర్హులైన వారికి కొత్తగా ఇల్లులు మంజూరు చేయాలని తీర్మానం చేయడమైనది.

ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కిముడు కళ్యాణం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గబ్బాడ శాంతకుమారి,సీనియర్ నాయకులు ఎస్. నాగబ్బాయి, కే. పినయ్య దొర,పి.పింబాబు,కే. బీంబాబు, వి.,చిరంజీవి నాయుడు బాలయ్య దొర, నారాయణ రాజు,బాలకృష్ణ, చిన్న, నితిన్, లక్ష్మణరావు మహిళ నాయకులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ, సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజలు నేరాలకు దూరంగా ఉండాలి.. పాచిపెంట సీఐ మరియు ఎస్సై అర్జున్



**సాలూరు పెన్ పవర్ మే 28:** పాచిపెంట మండలం కునంబందవలస గ్రామంలో ఈరోజు గ్రామస్తులతో విలేజ్ విసిటింగ్ కార్యక్రమంలో భాగంగా సాలూరు రూరల్ సీఐ పి రామకృష్ణ , పాచిపెంట ఎసై ఎల్ అర్జున్ గ అవగాహనా కార్యక్రమం నిర్వహించాము, ప్రజలు గ్రామంలో అందరితో కలిసిమెలిసి స్నేహపూర్వకంగా మెలగాలని ప్రజలను, యువకులను సూచించాము. గ్రామంలో శాంతి రక్షణ పరిరక్షణకై పోలీసులకు సహకరించాలని సూచించాము సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టాల పైన ప్రజలకు అవగాహన కల్పించాము, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించాము. మాదక ద్రవ్యాలు సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని సూచించాము. రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు పలు సూచన చేశాము.

## మరిగిన నీళ్లలో పడి బాలుడికి తీవ్ర గాయాలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 28:** మండలంలోని రింతాడ పంచాయతీ సచివాలయం-2 పరిధిలోని కొత్తబంధ గ్రామంలో ఓ రైతు కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. కొర్ర నూకరాజు, కృపారాణి దంపతుల సంవత్సరం ఆరు నెలల వయస్సు గల కుమారుడు మరిగిన నీళ్లలో పడి తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం సాయంత్రం ఐదు గంటల సమయంలో వ్యవసాయ పనుల నుంచి ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు స్నానానికి బకెట్‌లో వేడి నీళ్లు సిద్ధం చేసి ఉంచారు. ఈ సమయంలో బాలుడు ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తూ మరిగిన నీళ్ల బకెట్‌లో పడిపోయాడు. దీంతో వేడి నీళ్లు బాలుడి ఒంటిపై పడటంతో ముఖం, చేతులు తీవ్రంగా కాలిపోయాయి.బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించినప్పటికీ, భారీ వర్షం కారణంగా వాహనాలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ఎన్టీఆర్ ని స్మరించుకుంటూ మండలంలో ఘనంగా మహానాడు






**తాళ్లపూడి, పెన్ పవర్, మే 28:**మండలంలోని బల్లిపాడు కాకర్ల రామయ్య సుబ్బాయమ్మ కళ్యాణ మండపంలో వర్చువల్ విధానంలో మహానాడు రెండవరోజు ఘనంగా నిర్వహించారు. తెలుగు జాతి గర్వకారణం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రథసారథి పెండ్యాల అచ్యుత రామయ్య, నియోజవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. అచ్యుత రామయ్య రాకతో సభాప్రాంగణం పసుపు మయంగా మారి, పార్టీ కార్యకర్తలతో కోలాహలంగా మారింది. అనంతరం సభాప్రాంగణంలో చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకోగా డిజిటల్ విధానంలో జరిగే రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఇరువురు మహానాడు వీక్షించి పార్టీకి చేపట్టబోయే కార్యక్రమాల గురించి కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రథసారథి పెండ్యాల అచ్యుత రామయ్య మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవానికి చిరునామా, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని, ఎన్‌టీఆర్ ఆశయాలు, ప్రజాసేవా సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని కార్యకర్తలకు పిలుపునిస్తూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఎన్‌టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి శాశ్వత ప్రేరణ, కార్యకర్తల అంకితభావమే పార్టీ విజయానికి బలమైన పునాది అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. మహానాడు కార్యక్రమం పార్టీకి దిశానిర్దేశం చేసే మహత్తర వేదిక అని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులకు యువగళం నాయకులు కాకర్ల సత్యంద్ర ఆధ్వర్యంలో పసందైన వంటలతో విందు భోజనం ఏర్పాటు చేశారు. ఆంధ్రాలో వివిధ ప్రదేశాల్లో ప్రాచుర్యం పొందిన వంటకాలను, శిక్షణ పొందిన వంట వారితో వండించి వడ్డించారు. మహానాడు అంటేనే విందు భోజనానికి చిరునామా అనేలా వందలాదిగా విచ్చేసిన అతిథులకు ఆతిథ్యమిచ్చారు. ఈ కార్యక్రమంలో రెండు క్లస్టర్ల ఇన్చార్జులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై మహానాడు కార్యక్రమాన్ని ఉత్సాహంగా విజయవంతం చేశారు.

## అధికారుల ఆదేశాలు బేఖాతర్

### చలనం లేని స్వర్ణ గ్రామ సిబ్బంది




**వై రామవరం, పెన్ పవర్, మే 28**: వేసవి ని దృష్టిలో ఉంచుకొని పశువుల తొట్టెలలో నీటిని నింపాలనే అధికారుల ఆదేశాలను స్వర్ణ గ్రామ సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు.

ఈనెల 26వ తేదీన చవిటి దిబ్బలు స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో పిడిఓ లకు అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో మంచినీటి ఎద్దడి కలగ కుండా తక్షణం స్పందించాలని, అదేవిధంగా పశువుల నీటి తొట్టెలలో మంచినీరు నింపాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. కానీ కె. ఎర్రగొండ పంచాయతీ పెద్ద ఊలెం పాడులో రహదారి ప్రక్కన జీడి మామిడి తోటలో నిర్మించిన పశు వుల నీటి తొట్టెలో నీరు నింపలేదని గ్రామస్తులు తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే దీని అంతటికి కారణం అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి త్రాగునీరు, పశువుల తొట్టెలలో నీటిని నింపవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

## తెలుగువారి పండుగ డిజిటల్ మహానాడు...





### కార్యకర్తలే టీడీపీకి బలం బలగం
### తెదేపా జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి..
### మండలంలోని సీనియర్ కార్యకర్తలకు చిరు సత్కారం..

**కోరుకొండ, పెన్ పవర్, మే 28:** తెలుగుదేశం పార్టీ డిజిటల్ మహానాడు కోరుకొండ మండలంలోని నరసాపురం, శ్రీరంగపట్నం, బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయశీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జ్, రుడా చైర్మన్, జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ కార్యకర్తలు టిడిపికి బలం బలగమని అటువంటి సీనియర్ కార్యకర్తలకు చిరు సత్కారం చేసుకోవడం చాలా మంచి కార్యక్రమాన్ని ఆయన కొనియాడారు. నియోజకవర్గం లో పది కస్టర్ల ఆధ్వర్యంలో డిజిటల్ మహానాడు కార్యక్రమం జరుపుకుంటున్నామని ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కంటే కేశ్వర రావు, మార్ని రాము, దిండి మాధవరావు, పడాల పండు, మార్ని బుజ్జి, సూదిన గంగాధర్, కంటే గణపతి, తెలగంశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయాలకు కొత్త దిశ మహానాడు - 2026

**- మహిళ మహానాడుగా తెలుగుమహిళలతో కేక్ కట్ చేసిన 75వ వార్డు నాయకుడు మొల్లి**



**గాజువాక :పెన్ పవర్ ,మే 28**
మహా విశాఖ నగర పాలక సంస్థ 75వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పలరాజు అధ్యక్షతన, రెండువ రోజు మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు మహిళలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై కీలక తీర్మానాలు, యువత, రైతులు, మహిళల అభివృద్ధే లక్ష్యం అని కార్యకర్తలే మన పార్టీకి బలం అని,

భవిష్యత్ రాజకీయ వ్యూహాలకు మహానాడు నాంది, ప్రజా సంక్షేమమే ధ్యేయం అని, రాష్ట్రాభివృద్ధి కోసం సమిష్టి కృషి, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతంపై దృష్టి పెడుతున్నారని, యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ మహానాడులో కీలక ప్రకటనలు, వచ్చే స్థానిక ఎన్నికల లక్ష్యంగా మహానాడులో కార్యాచరణ ప్రణాళిక, కార్యకర్తల త్యాగాలకు గౌరవం, పార్టీ కోసం కష్టపడిన పని చేసిన ప్రతి కార్యకర్తకు పాదాభివందనాలు తెలుపుతున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో 75వ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మీబాయిరమణా రెడ్డి పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, మహిళల కోసం పార్టీ తీసుకున్న నిర్ణయాలపై కేక్ కట్ చేశారు. వార్డు కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమ పరిశీలకులు సగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుర్రం నూకరాజు , 75వ వార్డు అధ్యక్షుడు నమ్మి అప్పారావు, ప్రధానకార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, 75వ వార్డు నాయకులు, గోక్యాడ ముత్యాలు, వంగలపూడి అప్పలరాజు, నంబరు పైడయ్య, పెద్దడా సోమినాయుడు, ఊరుకూటి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్ళు, అండిబోయిన నూకరాజు, అండిబోయిన రాము నాయుడు, కణితి సన్యాసమ్మ, పెద్దడా సరోజిని, నంబరు సింహాద్రి, నంబారు కనకరాజు, ముదిర్తి సాంబ, సిముసిరి శ్రీను, టీకేటి పెంటయ్య, టీకేటి అప్పారావు, టేకటి అప్పలరాజు, కడవల రమణ, సీరపు వెంకటరావు, నమ్మి పుష్పలత, కాకినాడ రాజు, దొమ్మేటి సోమినాయుడు, దొమ్మేటి కనకరాజు, నమ్మి రాము, మొల్లి శ్రీను, మొల్లి సోమునాయుడు, సాలీనా ఈశ్వరరావు, నక్కా గంగరాజు, మొల్లి రమణ, మొల్లి అప్పలనాయుడు, బస అప్పలరెడ్డి, యలమంచిలి అప్పలనాయుడు, ఉరుకుటి వెంకట్రావు, కిలాడ అప్పన్న, పెద్ద సంఖ్యలో మహిళలు కార్యకర్తలు, తదితరలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com